

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	200	225
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 19.0



నల్లగొండలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

పునర్నిర్మాణానికి సీపీఐ తహతహ

కమ్యూనిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా వెలుగొందిన నల్లగొండ జిల్లా నుంచే పునర్నిర్మాణం ప్రారంభిస్తామని పేర్కొంటున్న సీపీఐ అందుకు శతవార్షికోత్సవాన్ని వేదికగా చేసుకోవాలని భావిస్తోంది. సమాజంలో అన్నివర్గాలను చైతన్యపరచడంతో పాటు, అన్ని రకాల ప్రజాసమస్యలపై పోరాటాలు రూపొందించి ప్రజలకు దగ్గరవ్వాలని నిర్ణయించింది. కమ్యూనిస్టులు విడిపోయిన తర్వాతే బలహీనపడుతూ వచ్చి ప్రస్తుతం ఉనికి కోసం పోరాడుతున్న పరిస్థితిని అంగీకరిస్తూనే మళ్లీ కమ్యూనిస్టులంతా ఏకతాటిపైకి వచ్చి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని, అందుకు శతవసంతాల సందర్భంగా కార్యాచరణ అమలుచేయాలనే సంకల్పంతో ఉంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)

- గతంలో కంచుకోటగా నిలిచిన ఉమ్మడి జిల్లా
- ఆంధ్ర మహాసభ మొదలు పార్లమెంటరీ రాజకీయాల వరకు చెరగని ముద్ర
- పార్లమెంట్‌ను ప్రారంభించిన రావి నారాయణరెడ్డి
- శతవార్షికోత్సవం సందర్భంగా కమ్యూనిస్టు పార్టీల విలీనానికి ప్రతిపాదన

నిజాం సంస్థానంలో ఉన్నప్పటి నుంచే ఆంధ్రమహాసభ పేరుతో వెట్టిచాకిరీ, అంటరానితనం, అందరికీ సమానహక్కులు, సమాన విద్య కోసం కమ్యూనిస్టులు పోరాడారు. నల్లగొండ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు నేత రావినారాయణరెడ్డి 1941లో నల్లగొండ జిల్లాలోని చిలుకూరులో నిర్వహించిన 8వ నిజాం ఆంధ్రమహాసభకు, అదేవిధంగా 194లో భువనగిరిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించారు. ఈమహాసభ నుంచే ఆంధ్రమహాసభ రెండుగా విడిపోయింది. అతివాదుల నేతృత్వంలోని ఆంధ్రమహాసభకు రావి నారాయణరెడ్డి నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలోనే ఖమ్మంలో 1945లో సమావేశం జరిగింది. కమ్యూనిస్టుల నేతృత్వంలోని నైజాం ఆంధ్ర మహాసభను విస్తృత రాజకీయ...

- మిగతా 6వ పేజీలో...

ఉద్యమాల గడ్డపై శతవసంత

ఉత్సవాలు

నేడు 20వేల మందితో నల్లగొండలో సభ

నేడు సీపీఐ బహిరంగ సభ

- ఎన్జీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): సీపీఐ శతవసంతాల సందర్భంగా నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం జరిగే బహిరంగసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి రానున్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని కూడా ప్రసంగిస్తారు. ఈ సభను విజయవం తం చేసేందుకు ఇప్పటికే జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆధ్వర్యం లో ఏర్పాట్లు పూర్తిచేశారు. పార్టీకి ఉమ్మడి జిల్లాలో ఉన్న 15వేల మంది ఎర్రచొక్కాలు, ఎర్రచీరలు ధరించి రావాలని నిర్ణయించారు. క్లాక్‌టవర్ నుంచి సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహిస్తారు. బహిరంగ సభ సందర్భంగా కళాప్రదర్శనలు నిర్వహించనున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నలువైపులా ఎర్రతోరణాలు, బ్యానర్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. బహిరంగసభ వేదిక ఏర్పాట్లను సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మల్లేపల్లి ఆదిరెడ్డి, తదితరులు ఆదివారం సాయంత్రం పరిశీలించారు.



సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు

24,905

- నేడు తుది జాబితా
- హన్మకొండ, నల్లగొండ, ఖమ్మంలోనే అత్యధిక ఓటర్లు
- సిద్దిపేట, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో స్వల్పం



నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసనమండలి నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల సంఖ్య తేలింది. తుది సవరణల అనంతరం ఆదివారం సాయంత్రానికి మొత్తం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 24,905గా నమోదైంది. ఈమేరకు సోమవారం తుది జాబితాను నియోజకవర్గ ఎన్నికల అధికారి, నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి ప్రకటించనున్నారు. ఓటర్లలో అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,098 మంది ఉండగా, ఆ తర్వాత నల్లగొండలో 4,483 మంది, ఖమ్మం జిల్లాలో 3,955 మంది ఓటర్లు నమోదయ్యారు. అత్యల్పంగా సిద్ధిపేట జిల్లాలో 163 మంది ఓటర్లు ఉండగా, ఆతర్వాత భూపాలపల్లిలో 323 మంది, ములుగు జిల్లాలో 612 మంది మాత్రమే ఓటర్లు నమోదయ్యారు. మొత్తం 12 జిల్లాల్లో, 191 మండలాల్లో విస్తరించిన ఈ నియోజకవర్గంలో 200 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం ఓటర్లలో...

- మిగతా 6వ పేజీలో...

జిల్లా	మండలాలు	పోలింగ్‌స్టేషన్లు	పురుషులు	మహిళలు	మొత్తం
సిద్దిపేట	4	4	120	43	163
జనగాం	12	12	556	365	921
హనుమకొండ	11	15	2884	2214	5098
వరంగల్	13	13	1381	844	2225
మహబూబాబాద్	18	16	1083	535	1618
జె.భూపాలపల్లి	7	7	211	112	323
ములుగు	9	9	394	218	612
భద్రాద్రికొత్తగూడెం	23	23	1038	911	1949
ఖమ్మం	21	24	2300	1655	3955
యాదాద్రి	17	17	595	326	921
సూర్యాపేట	23	23	1690	947	2637
నల్లగొండ	33	37	2688	1795	4483
మొత్తం	191	200	14,940	9,965	24,905

విద్యారంగలో.. పలు మార్పులు

విద్యారంగానికి 2024 కాస్త కలిసివచ్చింది. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మినహా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విద్యారంగం కాస్త గాడిలో పడింది. 2024-25 విద్యా సంవత్సరంలో జూన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఆగస్టు నాటికి 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందాయి. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సెప్టెంబరు నాటికే ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు లభించింది. విద్యార్థుల మెస్, కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం 40శాతం పెంచింది.

- (ఆంధ్రజ్యోతి,కోదాడ)



- ఉపాధ్యాయ నియామకాలతో పాఠశాలల బలోపేతం
- సకాలంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు
- నూతన విద్యావిధానానికి సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.260కోట్లు
- టోకెన్లు ఇచ్చి 12నెలలైనా అందని వైనం

మననం 2024


ఉపాధ్యాయుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తిచేయడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తగ్గింది. అంతేగాక ప్రతీ మండలానికి ఇన్‌చార్జీ ఎంఈవోలను నియమించడంతోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు చెల్లించింది. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉండటం, కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ ఎడ్యుకేషన్ పాలసీకి సహకరించాలని ఇటీవల జరిగిన జాతీయ విద్యా సదస్సులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో పాఠశాల విద్యకు నిధులు అధికంగా వచ్చే అవకాశం ఏర్పడింది. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. గత విద్యా సంవత్సరంతో పోల్చితే నవంబరులోనే డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో రెండో సెమిస్టర్‌కు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో జరిగే వార్షిక, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పదో తరగతి పరీక్షలకు మరో 100రోజుల సమయం ఉండటంతో ఉత్తమ ఫలితాలు సాధనకు లక్ష్య...

- మిగతా 6వ పేజీలో...

ఎంఈవోల నియామకం

గత విద్యా సంవత్సరం వరకు మూడు నుంచి నాలుగు మండలాలకు ఒక ఎంఈవో ఉండేవారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం బలోపేతానికి, జవాబుదారీతనం పెంచేందుకు ప్రతీ మండలానికి ఒక ఎంఈవోను నియమించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ పెరగటంతోపాటు, పాలనాపరంగా మార్పు వచ్చినట్లయింది.

దోస్త్‌తో డిగ్రీలో పూర్తిస్థాయిలో నిండని సీట్లు



ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కాగా, 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 30వేల సీట్లు ఉన్నాయి. కాగా, 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు సుమారు 6వేల మంది మాత్రమే. 12 కళాశాలలు జీరో అడ్మిషన్లకు పరిమితమయ్యాయి. 30 కళాశాలల్లో కేవలం 30మంది మాత్రమే చేరారు. ఇదిలా ఉంటే గత విద్యా సంవత్సరంలో సెమిస్టర్ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, విద్యార్థులు రెండో సెమిస్టర్‌కు సిద్ధం అవుతున్నారు. మరో వైపు మొదటి సంవత్సరం ఇంటర్, డిగ్రీలో చేరిన విద్యార్థులు సకాలంలో ఉప కారవేతనాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వడం, ఈ ప్రక్రియ పూర్తి కావడంతో పెండింగ్‌కు అవకాశం లేకుండా పోయింది.

ఇళ్ల మరమ్మతులు పూర్తిచేయాలి

కలెక్టర్ ఇలాత్రిపాఠి



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివా‌స్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కాలనీ సముదాయంలో మరమ్మతులన్నింటినీ జనవరి 15లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. ఆదివారం అర్బన్ కాలనీలోని ఇళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే నిర్మించిన ఇళ్లకు చిన్న చిన్న మరమ్మతులకు అంచనాలు రూపొందించి పూర్తిచేయాలని, మౌలిక వసతులైన తాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. కాలనీలో 550 గృహాలు జీప్లస్-2 మోడల్‌లో నిర్మించగా, బ్లాక్‌ల వారీగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఆమె వెంట మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్,పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.

దర్వేశీపురం ఆలయాన్ని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

(ఆంధ్రజ్యోతి, కనగల్): మండలంలోని దర్వేశీపురం రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని కలెక్టర్ కుటుంబ సమేతంగా ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. గర్భగుడిలో అమ్మవారికి నిర్వహించిన పూజలు, కుంకుమ అభిషేకంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వారిని మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి అమ్మవారి పట్టువస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సునిత, కార్యదర్శి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నాయకులు

నల్లగొండ రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ డీఈవో కార్యాలయం ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి, నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి అంబేడ్కర్‌ను కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాడ్‌చేశారు. అమిత్‌షాను ప్రధానమంత్రి వెనకేసుకుని రావడం, ఆయన వ్యాఖ్యలపై నోరు విప్పకపోవడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించి కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కలిసి రాజ్యాంగం రద్దు కోసం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఇందుర్ సాగర్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, సిహెచ్.లక్ష్మీనారాయణ, పి.ప్రభావతి, ఎండి.సలీం, దండంపల్లి సత్తయ్య, నల్పరాజు సైదులు, మల్ల మహేష్, కొండా అనురాధ, గాదె నరసింహ, దండం పెల్లి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

బడా పారిశ్రామికవేత్తల కొమ్ముకాస్తున్న కేంద్రం



యూటీఎఫ్ మహాసభల్లో మాట్లాడుతున్న కె.వీరయ్య

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వీరయ్య

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బడా పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వీరయ్య ఆరోపించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభ లు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు వనరులు లేవని తప్పుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ విద్య కేవలం ఉపాధ్యాయులది మాత్రమేనని, తమ బాధ్యత కాదని, ఉపాధ్యాయులను దోషులుగా నిలబెడుతున్నాయన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించకుండా తప్పించుకుంటున్నాయని, నేటి సమాజం లో కేవలం పేదల బిడ్డలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనాథలుగా భావిస్తున్నాయన్నా రు. ఏడాది కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు, బలహీనవర్గాలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. మోదీ ప్రధాని అయిన తర్వాత అదాని ఆస్తులు అమాంతం పెరిగాయన్నారు. సభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, కె.సోమశేఖర్, ఎ.వెంకట్, డి.సత్యానంద్, జి.నాగమణి, వై.జ్ఞానమందరి, రాజు, రవి, ప్రసాద్, రవికుమార్, శాంతకుమారి, టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, నర్ర శేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, నలపరాజు వెంకన్న పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు నిధులు పెంచాలి: నర్సిరెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యకు నిధులు పెంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. మహాసభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 15శాతం, కేంద్ర బడ్జెట్‌లో 5నుంచి 6శాతం నిధులు కేటాయించాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూలో క్వాలిటీ పెంచాలన్నారు.

యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ పాఠశాలలపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం పాల్గొన్నారు.

20వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



కలెక్టరేట్ ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. ఎస్ఎస్ఏ మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆటాపాటలతో నిరసన తెలిపారు. 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమాని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ములుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, లంకలపల్లి నగేష్, ఎస్‌సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, అబ్దుల్లా, యూసుఫుద్దీన్, చౌడోజు శ్రీధర్, సావిత్రి, పుష్పలత, ఎర్రమల్ల నాగయ్య, లలిత, సుజాత, వసంత పాల్గొన్నారు.

పునర్నిర్మాణానికి సీపీఐ తహతహ

(5వపేజీ తరువాయి)

సంస్థగా మార్చేందుకు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి విస్తృతంగా కృషి చేశారు. ఈ మహాసభకు వీరే అధ్యక్ష, కార్యదర్శులుగా ఉండేవారు. నిజాం సంస్థానంలో ప్రజల్లో చైతన్యం నింపడానికి, హక్కుల కోసం పోరాడడానికి, విద్యనేర్పడానికి మహాసభ ఎంతగానో కృషి చేసింది. అదే క్రమంలో 1946లో సంస్థాన పరిధిలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటం మొదలవగా, నల్లగొండ జిల్లా ఈ పోరాటానికి దన్నుగా నిలిచింది. తాడిత, పీడిత ప్రజల పక్షాన, భూమి, భుక్తి, విముక్తి కోసమంటూ వేలాదిమంది బందూకులు పట్టి సాయుధపోరులో ముందు నిలిచి నిజాం ప్రభుత్వానికి, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడారు. దొడ్డికొమరయ్య, చాకలి ఐలమ్మ, షేక్‌బందగీ సహా వేలాది మంది బలిదానాలు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో నల్లగొండ జిల్లా నేతలు కీలకభూమిక పోషించారు. నాటి సాయుధపోరాటంలో రావి నారాయణరెడ్డి, ధర్మభిక్షం, బీఎన్‌రెడ్డి, మల్లుస్వరాజ్యం, ఆరుట్ల దంపతులు మొదలు వేలాది మంది పోరాడారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో నల్లగొండ జిల్లాకు ప్రత్యేకస్థానం దక్కింది. కమ్యూనిస్టుల పోరాటం ఉధృతమవడం వల్లే రజాకార్లు దేశం వదిలిపారిపోతే, నిజాం రాజు సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో కలిపేందుకు అంగీకరించారు. అయితే సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో కాకుండా స్వతంత్రంగా కొనసాగించాలనే తీర్మానంతో కమ్యూనిస్టు పార్టీపై అప్పుడు నిషేధం విధించారు. దీంతో నిజాం రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో కలిపిన తర్వాత 1951లో హైదరాబాద్ రాష్ట్రానికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో 11 జనరల్, మూడు ద్విసభ్య నియోజకవర్గాలకు కలిపి 14 మంది ఎమ్మెల్యేలు ఎన్నికైతే మొత్తానికి మొత్తం కమ్యూనిస్టు నాయకులే పీడీఎఫ్ అభ్యర్థులుగా గెలుపొందారు. ఆతర్వాత 1957లోనూ 12కి తొమ్మిది మంది ఎమ్మెల్యేలు పీడీఎఫ్ నుంచే గెలుపొందారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించిన తర్వాత 1962లో జరిగిన ఎన్నికల్లోనూ నల్లగొండ జిల్లాలో 12సీట్లకు తొమ్మిది సీట్లను సీపీఐ గెలుచుకుంది. కమ్యూనిస్టుల చీలికతో ఆ తర్వాత నుంచి ప్రాభవం తగ్గుతూ వచ్చింది.

నెహ్రూకంటే రావికి అధిక మెజార్టీ

తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ నుంచి గెలుపొందిన ఉమ్మడి కమ్యూనిస్టునేత రావి నారాయణరెడ్డికి దేశవ్యాప్తంగా అత్యధిక మెజార్టీ రావడంతో ఆయనతో పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నెహ్రూ సమక్షంలో ప్రారంభింపజేయడం జిల్లాకు దక్కిన గొప్ప గౌరవం. కమ్యూనిస్టు నేతల్లో బీఎన్‌రెడ్డి ఒక్కరే మూడు పర్యాయాలు గెలుపొందడంతో పాటు 14 ఏళ్లపాటు ఎంపీగా పనిచేశారు. నల్లగొండలో ఫ్లోరోసిస్ సమస్యను దేశం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 1996 ఎన్నికల్లో ఫ్లోరోసిస్ బాధితులతో పాటు ఆ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వారు 480 మంది నామినేషన్లు వేశారు. అంత తీవ్రంగా జరిగిన ఎన్నికల్లోనూ నల్లగొండ ఓటర్లు సీపీఐ నేత ధర్మభిక్షం గౌడ్‌ను గెలిపించడం కమ్యూనిస్టులకున్న పట్టు దేశవ్యాప్తంగా చాటినట్లయింది. నల్లగొండ నుంచే గెలుపొందిన సీపీఐ దిగ్గజనేత సురవరం సుధాకర్‌రెడ్డి ఆ పార్టీకి జాతీయకార్యదర్శిగా పనిచేయడం గమనార్హం. నల్లగొండ, మిర్యాలగూడ లోక్‌సభ స్థానాలు కొనసాగినంత కాలం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు లోక్‌సభ సీట్లకు బలంగా పోటీపడ్డాయి. ఒక పర్యాయం కాంగ్రెస్ గెలిస్తే, మరో పర్యాయం కమ్యూనిస్టు అభ్యర్థులు గెలుపొందేవారు. నల్లగొండలో సీపీఐ, మిర్యాలగూడలో సీపీఎం కాంగ్రెస్‌ను ఢీకొట్టేవి. నల్లగొండ లోక్‌సభ నుంచి సీపీఐ దిగ్గజ నేతలు రావి నారాయణ రెడ్డి, సుంకరి అచ్చాలు, దేవులపల్లి వెంకటేశ్వరరావు, బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్, సురవరం సుధాకర్‌రెడ్డి లోక్‌సభకు ఎన్నికైతే మిర్యాలగూడ స్థానం నుంచి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి లక్ష్మీదాస్, సీపీఎం నుంచి భీమిరెడ్డి నరసింహారెడ్డి విజయం సాధించారు.



నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ బహిరంగ సభ ఫ్లెక్సీ

చీలికల తర్వాత తగ్గుతూ వచ్చిన ప్రాబల్యం

సీపీఐ నుంచి సీపీఎం విడిపోయిన తర్వాత నుంచి ఉమ్మడి జిల్లాలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గుతూ వచ్చింది. సీపీఎం, సీపీఐ విడిపోయిన తర్వాత ఉమ్మడి జిల్లాలో 1967లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ ప్రాతినిధ్యం కోల్పోతే, సీపీఎం మూడు సీట్లలో గెలుపొందింది. 1972 ఎన్నికల్లో దేవరకొండలో సీపీఐ నుంచి రామశర్మ గెలుపొందితే, సీపీఎం తన చేతిలో ఉన్న మూడింటినీ కోల్పోయింది. 1978లో సీపీఐ ప్రాతినిధ్యం కోల్పోతే, సీపీఎం రెండు సీట్లలో గెలిచింది. 1983లో సీపీఐకి సీట్లు దక్కలేదు. సీపీఎం తన రెండుసీట్లను గెలుపొందింది. 1985లో టీడీపీతో పొత్తుతో మళ్లీ జిల్లాలో కమ్యూనిస్టులు బలపడ్డారు. ఆ ఎన్నికల్లో సీపీఐ మూడు చోట్ల గెలుపొందగా, సీపీఎం రెండు చోట్ల గెలుపొందింది. రెండు ఎంపీ సీట్లనూ చెరొకటి గెలుచుకున్నాయి. 1989 లోనూ టీడీపీ పొత్తుతో మళ్లీ సీపీఐ మూడు సీట్లలో గెలిస్తే, సీపీఎం నకిరేకల్‌కు పరిమితమైంది. తిరిగి 1994లో సీపీఐ, సీపీఎం చెరో మూడుస్థానాల్లో గెలిచాయి. 1999లో ఒంటరిగా కమ్యూనిస్టులు పోటీచేయగా, సీపీఐకి ప్రాతినిధ్యం దక్కకపోతే, సీఎం మాత్రం నకిరేకల్ స్థానాన్ని నిలబెట్టుకొంది. 2004లో కాంగ్రెస్ పొత్తుతో మళ్లీ సీపీఐ, సీపీఎం జిల్లాలో చెరో రెండుసీట్లు గెలిచాయి. 2009లో మహాకూటమిలో భాగంగా పోటీచేయగా, మిర్యాలగూడలో సీపీఎం అభ్యర్థి రంగారెడ్డి వరుసగా మూడోసారి గెలుపొందగా, మునుగోడులో సీపీఐ నేత ఉజ్జిని యాదగిరిరావు గెలుపొందారు. 2014లో కమ్యూనిస్టులు విడిపోయారు. సీపీఐ కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా పోటీచేయగా, దేవరకొండ నుంచి ఆ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ గెలుపొందగా, సీపీఎం ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేకపోయింది. మొత్తంగా విడిపోయిన తర్వాత కలిసి పోటీచేసినా, విడిపోయి పోటీచేసినా కమ్యూనిస్టులు క్రమంగా బలహీనపడుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో జరిగిన 2104 ఎన్నికల్లో సీపీఐ నుంచి గెలుపొందిన రవీంద్రకుమార్ ఆతర్వాత బీఆర్‌ఎస్‌లో చేరగా, ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 2018, 2023 ఎన్నికల్లో రెండు పార్టీలకు జిల్లాలో ప్రాతినిధ్యం దక్కలేదు. ఉమ్మడి జిల్లాలో చివరి వరకు మునుగోడు, దేవరకొండ, పూర్వపు రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు నల్లగొండ లోక్‌సభ (ప్రస్తుతం భువనగిరి) స్థానంలో సీపీఐకి అండగా ఉంటూ వస్తున్నాయి. ఇక్కడ పార్టీ శాఖలతో పాటు, పార్టీ కార్యకలాపాలు ఆటుపోట్లు ఎదుర్కొంటున్నప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతుండడం పార్టీ పునర్ వైభవానికి పునాదిగా నిలుస్తుందని, దీన్ని ఆసరా చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళతామని పార్టీ జిల్లా నాయకత్వం పేర్కొంటోంది.

కలిసి పోరాడుతామనే సంకేతాలు

సీపీఐ వందేళ్ల ప్రస్థానం తర్వాత కమ్యూనిస్టులు ఐక్యమవ్వాలనే ప్రతిపాదనను మరోసారి తెరమీదకు తెచ్చారు. విడిపోయినందున నష్టపోతున్నామని భావిస్తున్న సీపీఐ అన్ని వామపక్షాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిస్తోంది. అధికారంతో సంబంధం లేకుండా ప్రజల పక్షాన, సమస్యల కోసం, వివిధ వర్గాల ఈతిబాధలు తీర్చేందుకు ప్రభుత్వాలపై వందేళ్లుగా పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని చెబుతున్నారు. ఈ శత వార్షికోత్సవం సందర్భంగా కమ్యూనిస్టుల కలయిక ఉంటుందనే ఆశాభావాన్ని సీపీఐ వ్యక్తం చేస్తోంది.

ఉద్యమాల గడ్డపై శతాబ్ది ఉత్సవాలు

● నేడు 20వేల మందితో నల్లగొండలో సభ

నల్లగొండ రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఉద్యోమాల పురిటిగడ్డ నల్లగొండలో సీపీఐ శాతాబ్ది ఉత్సవాలను సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ ఎన్‌జీ కళాశాల మైదానంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు 20వేల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణా సాయుధ పోరాటంలో నాలుగున్నర లక్షల మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించారని అన్నారు. వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో సీపీఐ ఎన్నో పోరాటాలు చేసిందని, ఒడిదుడుకులను ఎదుర్కొందని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు, ఉపాధిహామీ చట్టం, దున్నేవాడిదే భూమి అంటూ ఎన్నో చట్టాల అమలులో కమ్యూనిస్టులు కీలక ప్రాత పోషించారని అన్నారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నో కుట్రలు, నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని 99 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వకారణం అన్నారు. కమ్యూనిస్టులంతా ఏకం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నల్లగొండ జిల్లాలో అనేక సమస్యల పరిష్కారానికి సీపీఐ అనేక పోరాటాలు చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, ఆర్.అంజచారి, బంటు వెంకటేశ్వర్లు, బల్గూరి నరసింహ, గురిజ రామచంద్రం, తిర్పారి వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగం, గాదెపాక రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో విజేతలు వీరే..



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 జూడో పోటీలు ముగిశాయి. మూడు రోజులుగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. జిల్లా యువజన క్రీడాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ఈసీ మెంబర్ మహేందర్ చివరి రోజు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు 29 జిల్లాల నుంచి 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జూడో అసోసియేషన్ మెంబర్స్, టెక్నికల్ అసోసియేషన్ మెంబర్స్, పీఈటీ, పీడీలు, కోచ్‌లు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా యువజన క్రీడశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. విజేతలకు హైదరాబాద్‌లో జరగనున్న సీఎం రేవం త్‌రెడ్డి పతకాలను, నగదు పురస్కారా లను అందించనున్నారు.

బాలికల విభాగంలో విజేతలు ..

- 48 కిలోల విభాగంలో ఎస్.రమ్య(ఆదిలాబాద్), సీహెచ్.క్రిస్మస్(భద్రాద్రి కొత్తగూడెం), బి నక్షత్ర(హన్మకొండ) విజేతలుగా నిలిచారు.
- 52 కిలోల విభాగంలో చాందిని (ఆదిలాబాద్), సావిత్రి(నారాయణపేట), చరిష్మా (యాదాద్రి భువనగిరి)
- 57 కిలోల విభాగంలో కె.అలేఖ్య (ఆదిలాబాద్), బి.స్పందన(ఖమ్మం), తేజశ్రీ (నిజామాబాద్),
- 63 కిలోల విభాగంలో శ్రీజ(వర ంగల్), వి.కావ్య(సూర్యాపేట), సాయిప్రీతి (రంగారెడ్డి),
- 70 కిలోల గ్రిల్స్ విభాగంలో కె రేవతి (వికారాబాద్), ఎ సుష్మిత(కరీంనగర్), కె కృపా (హన్మకొండ)
- 70 కిలోలపై విభాగంలో ఎంఎస్ శివాని (హైదరాబాద్), వెంకట రితిక(కరీంనగర్), కె బ్లెస్సీ (సూర్యాపేట) విజేతలుగా నిలిచారు.

బాలుర విభాగంలో విజేతలు

- 50 కిలోల విభాగంలో ఎల్.సతీష్ (ఆది లాబాద్), ఎ.రామతేజ(నిజామాబాద్), బి.గణేష్ (కరీంనగర్),
- 55 కిలోల విభాగంలో ఆర్.తరుణ్ (ఆదిలాబాద్), పి.ప్రశాంత్(భద్రాద్రి కొత్తగూడెం), ఎండీ సుతుద్దిఖాన్(హైదరాబాద్)
- 60 కిలోల విభాగంలో శ్రీహరి(జోగులాంబ గద్వాల్), బి.సతీష్‌కుమార్(ఖమ్మం), ఎం. హర్షవర్ధన్ (ఆదిలాబాద్)
- 66 కిలోల విభాగంలో కె.అఖిల్(జయశంకర్ భూపాలపల్లి),ఆర్.గణేశ్(కరీంనగర్), ఎండీ. నసీరుద్దీన్(వరంగల్),
- 66 కిలోల పైవిభాగంలో సంజీవ్(హైదరాబాద్), బిరవి(మహబూబాబాద్), ఆర్. మధు (ఆదిలాబాద్) విజేతలుగా నిలిచారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి

సందర్శించిన సిద్దిపేట అదనపు న్యాయమూర్తి

నాగార్జునసాగర్,డిసెంబరు29(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం సెలవుదినం కావడంతో పాటు సంవత్సరాంతం కావడంతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ సందర్శనకు వచ్చారు. దీంతో బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల, కొత్త వంతెన, నాగార్జున కొండలపై సందడి నెలకొంది. వివిధ జిల్లాలకు చెందిన పలు ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పాటు సిదిపేట జిల్లా అదనపు న్యాయమూర్తి మిలాన్ కాంబ్లే లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయఁణ, కుటుంబ సమేతంగా సాగర్‌ను సందర్శించారు. హిల్ కాలనీ విజయవిహార్ వెనక ఉన్న లాంచీ స్టేషన్ నుంచి పర్యాటక శాఖ అధికారులు జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు రెండు ట్రిప్పులు లాంచీలు నడిపినట్లు తెలిపారు.



లాంచీ దిగి వస్తున్న పర్యాటకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలి

సంస్థాన్‌నారాయణపురం డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు దక్కాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు 69 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వాటా బీసీలకు దక్కేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని, సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. పిడికెడు శాతం మంది ఉన్న వాళ్లకు పదవులు ఇచ్చి 60 శాతానికి పైగా ఉన్న వారిని అణగదొక్కాలని చూస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో కుల గణన సర్వే సంపూర్ణంగా జరగలేదని, ప్రభుత్వం 98 శాతం కుల గణన జరిగిందని చెప్పడం సరికాదన్నారు. గుడిసెల్లో ఉన్న వారిని, వలస ప్రజలు, సంచార జాతులు లాంటి ప్రజలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. కుల గణన సంపూర్ణంగా జరగాలంటే బీహార్ రాష్ట్రంలో మాదిరిగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. ముందుగా కుటుంబాలు ఉన్న వారిని, రెండో విడ తలో గుడిసెల్లో ఉన్న వారిని, సంచార జాతులను ప్రభుత్వం సర్వే చేస్తేనే సంపూర్ణ కులగణన జరుగుతుందని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కుండే వెంకటేష్, కే.మల్లే శం, వీరమల్ల స్వామి, ఐలయ్య, నరసింహ, ఎట్టయ్య, లింగస్వామి మహేందర్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

కబడ్డీ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు

ఆలేరు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టెన్ హైస్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న కబడ్డీ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు క్రీడాకారులు ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పీడీ పూల నాగయ్య ఆదివారం తెలిపారు. జగిత్యాల జిల్లా జట్టుతో జరిగిన పోటీ ల్లో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు 44- 23 తేడాతో గెలిచి రంగారెడ్డి జిల్లా జట్టుపై 34-26 పాయింట్లు సాధించి విజేతగా నిల్చిందన్నారు. జిల్లా జట్టు ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరుకోవడం సంతోషంగా ఉందని, జట్టు కోచ్ మేనేజర్‌తో పాటు క్రీడాకారులకు ఆయన అభినందనలు తెలిపారు. తెలిపిన వారిలో.. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బుర్ర మహేందర్‌యాదవ్, కోశాధికారి గంధమల్ల కుమార్, కమిటీ ప్రతి నిధులు సిద్ధం విజయ్‌కుమార్, జిత్తు నరేష్, అర్చనసురేందర్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ప్రతాప్, కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ యాట సందీప్ ఉన్నారు.



ఎంపికైన కబడ్డీ జిల్లా జట్టుతో వ్యాయామ ఉపాధ్యాయులు

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి : సీఐటీయూ

భువనగిరి గంజ్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18వేల వేతనం ప్రకటించాలని ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాతా ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా భువనగిరిలో రైల్వేస్టేషన్ నుంచి సీఐటీయూ జిల్లా కార్యాలయం వరకు పాదయాత్రగా చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జయలక్ష్మి మాటాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆశా వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. పనిభారంతో ఇబ్బందులు గురువుతున్నారని, గతంలో టీబీ, పోలియో సర్వేలు చేసిన పారితోషికాలు నేటికి ఇవ్వలేదన్నారు. పెండింగ్ ఉన్న బిల్లులు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని లేకుంటే మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. హైదరాబాద్‌లో డిసెంబరు 31న ఇందిరా పార్కువద్ద నిర్వహించనున్న సభకు వేలాది మంది తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంల రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు సాధన, సహయ కార్యదర్శి సునీత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేషం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటమ్మ లలిత, బోడ భాగ్య, సంతోష, జ్యోతి, మాయకృష్ణ, బాల్‌రాజు గౌడ్, స్వప్న, రమకుమారి పాల్గొన్నారు.



భువనగిరి పట్టణంలో బస్సు జాతా చేస్తున్న ఆశావర్కర్లు

యువత చేతుల్లోనే దేశ భవిత : ఉత్తమ్ కుమార్‌రెడ్డి



కళాశాల విద్యార్థులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, డిసెంబరు 29: దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఐఐఎం బిజినెస్ కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలతో దేశం పోటీ పడుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత్ ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రపతి భవన్లో కెప్టెన్‌గా పని చేసిన తన అనుభవాలను వివరించారు. మిగ్ యుద్ధ విమానాల పైలట్‌గా చైనా, పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో పని చేశానన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ చరిత్రలో అనేక సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేశానని అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదవాలని అన్నారు. ఈ దేశ భవిష్యత్ విద్యార్థులు, యువకుల చేతుల్లోనే ఉందన్నారు. వ్యాపారంతో పాటు రాజకీయాల్లోను రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. నేషనల్ డిఫెన్స్ అకాడమిలో చదువుకుని దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్డీఏలో చేరానని అన్నారు. దేశ రక్షణ ఎంతో కీలకమని అన్నారు. అనంతరం ఐఐఎం బిజినెస్ స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అంజయ్యకు విద్యానేస్తం అవార్డు



విద్యా నేస్తం అవార్డు అందుకుంటున్న అంజయ్య

మోత్కూరు, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి) : ఖమ్మంలో పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ సంస్థ 6వ వార్షికోత్సవంతో మోత్కూరు మండలం బుజిలాపురం మాజీ సర్పంచ్ చాతరాస్తీ అంజయ్యకు విద్యానేస్తం అవార్డు ప్రదానం చేశారు. ఆయన కొన్నేళ్లుగా విద్యా రంగంలో విద్యార్థులకు సేవలందించినందుకు అవార్డు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిచండంలో, గురుపూజోత్సవాలు నిర్వహించడంలో మోత్కూరు ప్రాంతంలో కీలక పాత్ర వహిస్తున్నారు. వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుముళ్లల బాలురెడ్డి, భక్త రామదాస్ పదవతరం వారసులు శ్రీనివాసులు అవార్డు అందజేశారు. అంజయ్యను పలువురు అభినందించారు.

విద్యారంగంలో పలు మార్పులు

(5వ పేజీ తరువాయి)

పథకంలో భాగంగా ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళలో విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు.

రూ.260కోట్లు ఫీజు బకాయి

ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. 12 కళాశాలలు జీరో అడ్మిషన్లుగా మిగిలాయి. ఉమ్మడి జిల్లాలో 16 ఇంజనీరింగ్, 62 డిగ్రీ కళాశాలు ఉండగా, వాటిలో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలు కాగా, 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలకు నాలుగేళ్లుగా సుమారు రూ.260కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. బకాయిలకు సంబంధించి ప్రభుత్వం 12నెలల క్రితం టోకెన్లు ఇచ్చినా నేటికీ ఆ సొమ్ము కళాశాలల యాజమాన్యాలకు అందలేదు. బకాయిలు విడుదల చేయాలని డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇప్పటికే రెండుసార్లు కళాశాలల బంద్ నిర్వహించాయి. ఆ సందర్భంలో బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికీ అమలుకాకపోవడంతో యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోక వైపు దోస్త్ (తెలంగాణ డిగ్రీ ఆన్ లైన్ సర్వీస్)తో డిగ్రీలో గత ఏడాదితో పోల్చితే అడ్మిషన్లు తగ్గడం ఆందోళన కలిగించే అంశం.

ఉమ్మడి జిల్లాలో 3,731 ప్రభుత్వ పాఠశాలలు

ఉమ్మడి జిల్లాలో 3,731 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 2,039 పాఠశాలలు, యాదాద్రి జిల్లాలో 712 పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 690 పీఎస్, 80 యూపీఎస్, 210 జడ్పీహెచ్‌ఎస్, మొత్తంగా 980 పాఠశాలలు ఉన్నాయి. 53 కస్తూర్బా, ఇతర గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 4.50లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందడంతో చదువుకు ఆటంకం తొలగినట్టయింది.

మారనున్న ఎస్‌ఎస్‌సీ బోర్డు

విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉంది. వన్ నేషన్, వన్ ఎడ్యుకేషన్‌లో భాగంగా కేంద్రం నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చింది. ఈ విధానం ప్రకారం నర్సరీ నుంచి 2వ తరగతి వరకు ప్రీప్రైమరీ, 3 నుంచి 8వ తరగతి వరకు మాధ్యమిక విద్య 9నుంచి ఇంటర్ సెంకడ్ ఇయర్ వరకు హైస్కూల్ లేదంటే ప్లస్ టూ విధానాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే అమలుచేస్తోంది. బీజేపీయేతర రాష్ట్రాల్లో సైతం నూతన విద్యావిధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించింది. లేదంటే నిధులు ఇచ్చేది లేదని తేల్చిచెప్పింది. దీంతో 2025 విద్యా సంవత్సరంలో నూతన విద్యావిధనం అమలుకానుంది. ఫలితంగా ప్రస్తుతం 10వ తరగతి వరకు ఉన్న ఎస్‌ఎస్‌సీ బోర్డు కొత్త విద్యా సంవత్సరంలో ఉండకపోవచ్చని విద్యానిపుణులు చెబుతున్నారు

ఆందోళనపరుస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

ఉమ్మడి జిల్లాలో 16 ఇంజినీరింగ్, 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.260కోట్లు రావాల్సి ఉంది. టోకెన్లు ఇచ్చి 12నెలలు అయినా నేటికీ బకాయిలు అందకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బకాయిలు విడుదల చేయకపోతే కళాశాలలను నిర్వహించలేమని ఇప్పటికే రెండుమార్లు యాజమాన్యాలు బంద్ నిర్వహించాయి. ప్రభుత్వం కళాశాలల నిర్వాహకులను చర్చలకు పిలిచి వారితో చర్చించింది. అయినా నేటికీ బకాయిలు విడుదలకాకపోవడంతో యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యా సంవత్సరం పూర్తయ్యేనాటికైనా బకాయిలు విడుదల చేయాలని కళాశాలల యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

పెరిగిన నేరాలు.. తగ్గిన ప్రమాదాలు



యాదాద్రి జోన్ డీసీపీ క్యాంప్ కార్యాలయం

భువనగిరి టౌన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి జోన్ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లాపరిధిలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం యాదగిరిగుట్ట, రెండు జాతీయ రహదారులు ఉండగా తాజాగా ట్రిబుల్‌ఆర్ నిర్మాణం పనులు కూడా ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉండడం, కరోనా అనంతరం ఉపాధి పేరిట పలు రాష్ట్రాలకు చెందిన వేలాది మంది వలస కార్మికులు జిల్లా అంతటా స్థిరపడుతున్నారు. దీంతో జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం 2023తో పోలిస్తే 2024లో క్రైమ్ రేట్ పెరిగిందని పోలీస్ వార్షిక నివేదిక పేర్కొంటోంది. జిల్లాలో పోలీస్ స్టేషన్ల పెంపునకు అధికారులు ప్రతిపాదించారు. దీంతో 17 మండలాలతో ఉన్న జిల్లాలో ప్రస్తుతం 18 పోలీస్‌స్టేషన్లు ఉండగా త్వరలో యాదగిరిగుట్ట, రాయిగిరిలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్‌స్టేషన్‌లతో జిల్లా స్టేషన్ల సంఖ్య 20కి చేరనుంది. అవసరమైతే భవిష్యత్తులో భువనగిరి టూటౌన్‌తో పాటు మరో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాకేంద్రం భువనగిరిలో ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధరణ, యాదగిరిగుట్టలో నూతనంగా ఏర్పాటు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరంలో కూడా ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ శాశ్వత భవనాల నిర్మాణం పనులు కూడా అణువంతా పురోగతి సాధించలేదు. నూతన సంవత్సరంలో జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గింపునకు, రికవరీ పెంపునకు కృషిచేస్తామని డీసీపీ ఎం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు యాదాద్రి జోన్ పోలీసులు పనిచేస్తారని తెలిపారు.

- యాదాద్రిభువనగిరి జిల్లాలో పెరిగిన క్రైమ్ రేట్
- సింథటిక్ డ్రగ్స్ కేసు సంచలనం
- సైబర్ నేరగాళ్లతో మోసపోతున్న ప్రజలు
- శాంతిభద్రతలపై పోలీసుల నజర్

పెరిగిన రికవరీ

గత సంవత్సరంతో పోలిస్తే యాదాద్రిభువనగిరి జిల్లాలో ప్రస్తుత సంవత్సరంలో క్రైమ్ రేట్ పెరిగింది. జిల్లాలోని 18 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 14,816 దరఖాస్తులు రాగా 14,372 దరఖాస్తులను పరిష్కరించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు నిత్య కృత్యం అవుతుండగా మహిళలపై నేరాల కేసులు పెద్ద సంవత్సరంలో 307 ఉండగా 361కి పెరగగా వాటిలో 44 అత్యాచార కేసులు ఉన్నాయి. కానీ గత సంవత్సరంతో పోలిస్తే మహిళలపై లైంగికదాడులు తగ్గాయి. మాదకద్రవ్యాలు కేసులు పెరగగా అంతే స్థాయిలో దోషులకు కోర్టులు శిక్షలను కూడా విధించాయి. పోలీస్ ఫిర్యాదులు, రికవరీ శాతం పెరగగా ఫోక్సో కేసులు, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టాయి.

కేసులు	2023	2024
చోరీకి గురైన సొత్తు	రూ.3,55,92,116	రూ.3,30,13,168
రికవరీ	రూ.2,04,15,440	రూ.2,40,65,170
ఫోక్సో కేసులు	68	66
హత్యాయత్నం, హత్య కేసులు	13	13
మహిళలపై నేరాల కేసులు	307	361
అత్యాచారాలు	59	44
ఫోక్సో కేసులు	68	66
మాదకద్రవ్యాల కేసులు	29	32
గంజాయి సీజ్	1781.148 కిలోలు	1000.460 కిలోలు
హాష్ ఆయిల్	41 లీటర్లు	11 లీటర్లు
ఇతర మాదక ద్రవ్యాలు	41 గ్రాములు	415 గ్రాములు
తీవ్రమైన ప్రమాదాలు	198	192
స్వల్ప ప్రమాదాలు	367	397



పెరిగిన సైబర్ నేరాలు

జిల్లాలో 2022 సంవత్సరంలో కేవలం 13 సైబర్‌నేరాలు నమోదు కాగా 2023లో 52 కేసులు 2024 సంవత్సరంలో ఏకంగా 132కేసులు నమోదయ్యాయి. వీటిలో అధికంగా ఫ్రెండ్ రిక్వేస్ట్, న్యూడ్‌కాల్స్‌తో మోసపోయిన ఫిర్యాదులే అధికంగా ఉన్నాయి. ఫిర్యాదులు చేయని బాధితులు ఊహించని సంఖ్యలో ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 589 రోడ్డు ప్రమాదాలు జరగగా సుమారు 90మంది వరకు మృతిచెందారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.24కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్ ఇటీవలే బీబీనగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో పట్టుబడగా త్వరగా చౌటుప్పల్, వలిగొండ తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో భారీ మొత్తంలో గంజాయి తదితర మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. 442 చోరీలలో 264 కేసులను ఛేదించగా గతంలో పోలిస్తే కాస్త అధికంగా రికవరీ చేశారు. ద్విచక్ర వాహనాల చోరీ, భువనగిరి బస్టాండ్ కేంద్రంగా పిక్ పాకెటింగ్ గణనీయంగా పెరిగాయని అనధికారిక సమాచారం, చైన్‌స్నాచింగ్ కూడా గతంలో పోలిస్తే పెరిగాయి.

ప్రతి 10 గంటలకు డయల్ 100కు ఒక ఫోన్ కాల్

జిల్లా నుంచి 2024 సంవత్సరంలో సరాసరిగా ప్రతి 10.55 గంటలకు ఒక డయల్ 100కు ఫోన్ కాల్ వెళ్లింది. ఈ మేరకు జిల్లా నుంచి 30,909 డయల్ 100 కాల్స్ వెళ్లాయి. డయల్ కాల్స్ ద్వారా పోలీసులు పలువురి ప్రాణాలు కాపాడారు. 14,503 ఈపీటీ కేసులు నమోదు కాగా 9820 పరిష్కారమయ్యాయి. 5034 మీ సేవా కేసులు వచ్చాయి. జిల్లావ్యాప్తంగా సంవత్సరం పొడవునా 2,50,096 పాయింట్ బుక్స్ విజిట్, జరగగా 726గంటలకు ఫ్యామిలి కౌన్సిలింగ్ నిర్వహించారు. 19 జీరో ఎఫ్ఐఆర్స్ నమోదయ్యాయి. ఇతర కేసుల్లో 5,576 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 4368 కేసులను పరిష్కరించారు. 1271 మంది దోషులకు న్యాయస్థానాలు శిక్షలు ఖరారు చేయగా 707 మందికి నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాయి.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	572.30
టీఎంసీలు	262.3433
ఎడమకాల్వకు నీటి విడుదల	8193
కుడికాల్వకు	7578
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్‌ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	300 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో	7063 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	18,417 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	43.69 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	800 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	2000 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	643.02 అడుగులు
టీఎంసీలు	3.94
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	96.17 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	604 క్యూసెక్కులు

మంత్రి ఉత్తమ్ పీఏనంటూ అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై కేసు నమోదు

నేరేడుచర్ల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీఏనంటూ ఐసీడీఎస్ సిబ్బందితో ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబరు 29న ఉత్తమ్ పీఏనంటూ ఒకరు కాల్ చేసి అసభ్యంగా మాట్లాడినట్లు నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఇద్దరు ఫిర్యాదుచేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, గత నెల కోదాడ పట్టణంలో ఇదే వ్యక్తి ఐసీడీఎస్ సిబ్బందితో అసభ్యకరంగా మాట్లాడగా, ఫిర్యాదు మేరకు కోదాడ పోలీసులు కేసు నమోదుచేశారు.

హైవేపై అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ



కంటైనర్ లారీలో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటికి తీస్తున్న స్థానికులు

తిప్పర్తి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కంటైనర్ లారీ అదుపు తప్పి వాహనాలపైకి దూసుకెళ్లడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం రాత్రి నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని అంతయ్యగూడెం గ్రామ స్టేజీ వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నార్కట్‌పల్లి నుంచి మిర్యాలగూడెం వైపునకు వెళ్తున్న కంటైనర్ లారీ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ట్రాక్టర్ అక్కడికక్కడే ఆగిపోవడంతో వెనుక వస్తున్న మరో కారు ట్రాక్టర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఒకరిని, ట్రాక్టర్‌పై ఉన్న ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. కంటైనర్ లారీ డ్రైవర్ కాలు ఇంజన్‌లో ఇరుక్కుపోయింది. స్థానికులు, పోలీసులు అక్కడికి చేరుకొని ఇంజన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటికి తీసి, ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో అద్దంకి- నార్కట్‌పల్లి ప్రధాన హైవేపై అరగంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సుమారు రెండు కిలోమీటర్ల మేరా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

జాతీయ రహదారిపై కార్లు ఢీకొని..


ధ్వంసమైన కారు

భువనగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి రాయిగిరి వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు వరుసగా వెనుక నుంచి మూడు కార్లు ఢీకొన్నాయి. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ముందు కారు ఒక్కసారిగా ఆగిపోవడంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న మరో కారు దాని వెనుక నుంచి ఇంకో కారు వరుసగా ఢీకొన్నాయి. మూడు కార్లూ స్వల్పంగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు.

నల్లగొండలో ఆపరేషన్ చబూత్ర

- 154మందిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్
- 88 బైకులు, 6 కార్లు, 78 సెల్‌ఫోన్లు స్వాధీనం


నల్లగొండలో అర్ధరాత్రి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

నల్లగొండ క్రైం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాకేంద్రంలో శనివారం రాత్రి పోలీసులు ఆపరేషన్ చబూత్ర నిర్వహించారు. ఎలాంటి అవసరం లేకపోయినా అర్ధరాత్రి ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న పలువురిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో శనివారం అర్ధరాత్రి జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీలను అష్టదిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై అనవసరంగా రోడ్లపై తిరిగే చర్యలు తప్పవని హెచ్చరించారు. నల్లగొండ వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇద్దరు సీఐలు, 15 మంది ఎస్ఐలు, 98 మంది కానిస్టేబుళ్లతో కలిసి 13 చెకింగ్ బృందాలుగా, 10 పెట్రోలింగ్ పార్టీలుగా ఏర్పడి ఆపరేషన్ చబూత్ర నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లపై అర్ధరాత్రి రోడ్లపై అనుమానాస్పదంగా తిరుగుతున్న 154 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించి, వారి వద్ద నుంచి 88బైక్‌లు, ఆరు కార్లు, 15ఆటోలు, 78 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 54మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డిసెంబరు 31వ తేదీ నేపథ్యంలో అర్ధరాత్రి అరుగుల(చబుత్ర)పై బతకాని మాట్లాడుతూ కూర్చొవద్దని సూచించారు. డిసెంబరు 31వ తేదీని యాక్సిడెంట్, ఇన్సిడెంట్ ఫ్రీగా నల్లగొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాలకు ముఖ్యంగా మైనర్లు, 30 ఏళ్ల లోపు వారే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ చేసి మార్పు తీసుకొస్తే చాలా నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. ఆపరేషన్ చబూత్రలో పట్టుపడిన వారందరినీ జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సెంటర్‌లో వారి తల్లిదండ్రుల సమక్షంలో మరోసారి కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దూది రాజు, ఎస్ఐలు రావుల నాగరాజు, జూకూరి సైదులు, సురేష్, సందీప్, శంకర్ ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

31వ తేదీ రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్

పట్టుపడిన వారిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేస్తాం

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ క్రైం, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. డిసెంబరు 31వ తేదీ వేడుకలు నిర్వహించుకునే వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసుల సూచనలు పాటించాలని, వేడుకలు నిర్వహించుకునే సమయంలో ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. మద్యం దుకాణాలు, వైన్స్ షాపులు రాత్రి 12గంటల వరకు, బార్లు, రెస్టారెంట్లు రాత్రి ఒంటి గంట వరకు ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో విధిగా సమయపాలన పాటించాలన్నారు. 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అదే విధంగా వాహనం సీజ్ చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేసి బైండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలు సేవించే వారిపై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ట్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచి సిబ్బందితో అక్రమ సిట్టింగులు, ఆరు బయట మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధింపులకు గురి చేయడం, ఇబ్బందులకు గురి చేసే వారిపై షీ టీమ్ బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని పేర్కొన్నారు. ఆర్కెస్ట్రా, డీజేలు, మైకులు ఉపయోగించడం, బాణాసంచా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతర దేశాలకు వెళ్లేందుకు వీసాలు లాంటివి ఇవ్వరనే విషయాన్ని గమనించాలన్నారు. పోలీసులకు సహకరించి జిల్లాలో ఇన్సిడెంట్ ఫ్రీ, యాక్సిడెంట్ ఫ్రీగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.

ఆవులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆవులు

చింతపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్‌లో కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న గోవుల వ్యాన్‌ను నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. చింతపల్లి సాయిబాబ ఆలయం సమీపంలోని చెక్‌పోస్టు సమీపంలో ఎస్ఐ యాదయ్య ఆధ్వర్యంలో హైవేపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న ఎనిమిది ఆవు దూడెలను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య

చండూరు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చండూరు పట్టణంలో శనివారం జరిగింది. ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం... చండూరు పట్టణానికి చెందిన వివాహిత దోటి వెంకటమ్మ(39) శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. సాయంత్రం కూతురు ఇంటికి వచ్చి చూడగా అప్పటికే అపస్మారకస్థితిలో ఉండడంతో కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వెంకటమ్మను వెంటనే స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. వెంకటమ్మకు భర్త, కూతురు, కుమారుడు ఉన్నారు. కుమారుడు, కూతురు ఇద్దరు బీటెక్ చదువుతున్నారు. భర్త యాదయ్య సొంతంగా బోర్‌వెల్ నడిపించడంతో పాటు తన కున్న సుమారు పది ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయ భూమి విషయంలో కొంతకాలంగా వివాదాలు ఉన్నాయని, ఆ సమస్యలతో సతమవుతూ మానసికక్షోభకు గురై ఆత్మహ్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. భర్త యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలయం తాళాలు పగులగొట్టి..


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

మాడ్గులపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దొంగతనం జరిగింది. గుర్తుతెలియని దొంగలు శనివారం రాత్రి గుడి తాళాలు పగులగొట్టి ఆభరణాలను అపహరించారు. పోలీసులకు స్థానికుల సమాచారంతో పోలీసులు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలోని నాలుగు జతల బంగారు పుస్తెలు, ఐదు తులాలు గల నాలుగు జతల వెండి కాళ్ల ఉంగరాలు(మెట్టెలు), మైక్ సెట్, రూ.3వేల నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆలయ పూజారి తిరుమల జగన్మోహనచార్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. నల్లగొండ నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించినట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి.. నలుగురి అరెస్టు

వేములపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... నల్లగొండ జిల్లా వేములపల్లిలోని చిన్న చెరువు వద్ద ఆరుగురు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడిచేసి నలుగురిని పట్టుకున్నారు. మిగితా ఇద్దరు పరారయ్యారు. పట్టుబడిన వారి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను, నాలుగు సెల్‌ఫోన్లను, రూ.9,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం


కాలిపోయిన గుడిసె

ఆత్మకూర్(ఎస్), డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని కాశీగూడెం గ్రామ శివారు తేట్టె కుంటతండాలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన బదావత్ రాంకోటి గుడిసె విద్యుత్ మెయిన్ వైరు నుంచి వచ్చే సర్వీస్ వైరు తేలడంతో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. రాంకోటి ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఇంట్లో నుంచి ఒక్కసారిగా మంటలు రావడంతో చుట్టుపక్కలా వారు మంటలను ఆర్పుతుండగా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వచ్చేసరికి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ధాన్యం వి క్రయించగా వచ్చిన రూ.3.80లక్షల నగదు, ఇంట్లోని సామాగ్రి, భూమి పట్టా పాస్ బుక్, రాంకోటి కుమారులు ప్రవీణ్, నవీన్, దివ్యల సర్టిఫికెట్లు మొత్తం పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.6లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు.

యాదగిరికొండపై భక్తుల సందడి


తూర్పు రాజగోపురం వద్ద ఉభయ క్యూలైన్లల్లో భక్తులు

- స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు
- దర్శనానికి రెండు గంటల సమయం
- నిత్యాదాయం రూ.56,23,335

భువనగిరి అర్బన్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వారాంతపు సెలవు దినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశాలు నిండిపోవడంతో పాటు వైకుంఠ ద్వారం ఇరువైపులా వాహనాలు నిలిపారు. కొండపైన బస్టాండ్ ప్రాంగణం వాహనాలతో నిండిపోయింది. సుమారు 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక దర్శనాలకు గంట, ఉచిత దర్శనాలకు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ప్రధానాలయం, కల్యాణోత్సవ మండపం, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాల, కొండపైన, కింద బస్టాండ్లు, లక్ష్మిపుష్కరిణి, కల్యాణ కట్ట వద్ద కూడా భక్తుల సందడి నెలకొంది. భక్తులను కొండపైకి తరలించేందుకు రద్దీకి తగినట్లు అధికారులు బస్సులు ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.56,23,335 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. ఆలయంలో ధనుర్మాసోత్సవాలు 14వ రోజుకు చేరాయి. గోదాదేవి అమ్మవారికి ఆలయ పూజారులు పాశురం పఠించగా అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని మొక్కు తీర్చుకున్నారు.

మూడో ఘాట్ రోడ్డులో ప్రమాదం

కొండపైకి ఉదయం 10.30గంటలకు భక్తులను తరలిస్తున్న క్రమంలో టీఎస్ 20జడ్ 0004నంబర్ గల ఆర్టీసీ బస్సును కొండపైకి వెళ్తున్న టీఎస్ 07 హెచ్‌డబ్ల్యూ1814 నంబరు గల కారు మలుపువద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. హైదరాబాద్‌కు చెందిన భక్తులు కొండపైకి వెళ్తుండగా, వన్‌వే రోడ్డు అనుకున్న డ్రైవర్ చివరి మలుపు వద్ద కుడివైపునకు వెళ్లడం అదే సమయంలో భక్తులను దించి కిందికి వస్తున్న బస్సు ఎదురుగా రావడంతో ప్రమాదం జరిగి ంది. కారు ముందు భాగం స్వల్పంగా ధ్వంసమైంది. ఎవరికీ గాయాలు కాలేదు.

క్యూలైన్ గ్రిల్‌లో ఇరుకున్న బాలుడి తల

హైదరాబాద్ బోడుప్పల్‌కు చెందిన విజయ్ దంపతులు రూ.150 ప్రత్యేక దర్శన క్యూలైన్‌లో బాలుడితో వేచి ఉన్నారు. ఉదయం 9.30గంటలకు అక్కడున్న గ్రిల్స్ మధ్యలో నుంచి చూస్తున్న ఏడేళ్ల బాలుడు దయాకర్ తల ఇరుక్కుపోయింది. వెంటనే అప్రమత్తమైన తోటి భక్తులు కొద్దిసేపు శ్రమించి బాలుడి తలను గ్రిల్స్ నుంచి బయటికి తీశారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

సుప్రభాత సేవతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. పాతగుట్ట స్వామి అమ్మవారికి నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. కొండపైన శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. ఇదిలా ఉండగా, స్వామివారి బ్రహోత్సవ మండపం వద్ద ఉన్న ఎల్‌ఈడీ స్క్రీన్‌ను భక్తులు తాకుండా ఉండేందుకు గిల్స్ ఏర్పాటు చేపట్టినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు.


ఆలయంలో నిత్యపూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

నల్లగొండ

నకిరేకల్ - మునుగోడు

ఇసుక రీచ్‌గా అమ్మనబోలు మూసీవాగు?



అమ్మనబోలులోని మూసీ వాగు

- ▸▸ వాగును రీచ్‌గా గుర్తించాలని కలెక్టర్‌కు విన్నపం
- ▸▸ నేడు సంయుక్తంగా అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన
- ▸▸ రీచ్‌తో గ్రామ పంచాయతీకి సమకూరనున్న ఆదాయం

నార్కట్‌పల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు-పొడిచేడు గ్రామాల మధ్యలో ఉన్న మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించే ప్రయత్నాలు మొదలయ్యాయి. అమ్మనబోలు శివారులో ఉన్న మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అయి తే అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు కలెక్టర్‌కు ఇటీవల వినతిపత్రం అందజేశారు. మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని కోరుతూ చేసిన విజ్ఞాపనపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 23వ తేదీన మూసీ వాగును సంబంధిత అధికారుల బృందం సంయుక్తంగా సందర్శించి నివేదిక తయారు చేయాల్సి ఉంది. కానీ కొందరు అధికారులకు ఇతర కార్యాలయ పనుల నిమిత్తం ఈ నెల 30 తేదీకి వాయిదా వేశారు.

రీచ్‌గా గుర్తించాలంటే...

ఇసుక రీచ్‌గా గుర్తించాలంటే దానికి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి. ప్రతిపాదిత వాగు ప్రదేశాన్ని భూగర్భ జలవనరులు, ఇరిగేషన్, మైనింగ్, గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ విభాగం అధికారులు ముందుగా జాయింట్ సర్వే చేయాల్సి ఉంటుంది. వాగులో ఇసుక లభ్యతను నేరుగా గుర్తించాలి. రీచ్‌గా గుర్తించే వాగులో 5 హెక్టార్ల లోపు మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు వాగులో సుమారు 8 మీటర్ల లోతు ఇసుక లభ్యత ఉంటే కేవలం 5 మీటర్ల వరకు మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. వాగు భూతలం నుంచి ఎప్పటికీ కనీసం 3 మీటర్లకు తగ్గకుండా ఇసుక ఉండాలి. వాగులో వాటర్ ఫిల్టర్ బెడ్‌లు ఉండకూడదు. రీచ్‌గా గుర్తించిన తర్వాత ఇసుక రవాణాకు చెల్లించే రుసుములో కొంత మొత్తం సంబంధిత గ్రామ పంచాయతీకి జమ చేయనున్నందున సర్వే అధికారులు ఖచ్చితంగా అదే గ్రామ పంచాయతీ రెవెన్యూ శివారు పరిధికి హద్దులు సూచించాలి. పెద్ద నదులైతే పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉండగా రిజర్వాయర్లు అయితే పూడికతీత కింద రీచ్‌లుగా గుర్తించే వీలుంది. ఈ ప్రామాణికాలన్నింటినీ పరిశీలించి నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు సమర్పించనున్నారు. నివేదికను పరిశీలించి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష అనంతరం అధికారికంగా రీచ్‌గా గుర్తిస్తారు.

ఇసుక అక్రమ రవాణాకు చెక్

ఇసుక రీచ్‌గా గుర్తిస్తే సదరు వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణాకు దాదాపు చెక్ పడనుంది. ప్రస్తుతం అమ్మనబోలు మూసీ వాగు ప్రభుత్వ ఇసుక రీచ్ జాబితాలో లేకపోవడంతో ఇసుక మాఫియా ఇష్టానుసారంగా ఇసుకను దాచేసి, దోచేస్తుంది. రీచ్‌గా గుర్తించిన అనంతరం మైనింగ్ శాఖ సదరు వాగును ఆన్‌లైన్‌లో పెట్టనుంది. దీంతో సరసమైన ధరకే లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ అవసరాల కోసం లేదా ప్రభుత్వ నిర్మాణ అవసరాల కోసం రాయల్టీ చెల్లించి మన ఇసుక - మన వాహనం ద్వారా ఇసుకను అధికారికంగా రవాణా చేసుకోవచ్చు. ఒకవేళ ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను తవ్వితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు.

ప్రజావాణిలో దరఖాస్తు చేశాం



అమ్మనబోలు మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని ప్రజావాణిలో గ్రామస్తులతో కలిసి కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాం. ఇసుక రీచ్‌గా గుర్తిస్తే స్థానికులకు ఉపాధి, గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. అంతేకాక స్థానిక నిర్మాణ అవసరాలకు ఇసుక అందుబాటులోకి వస్తుంది. అంతేకాక ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు రీచ్‌గా గుర్తించాలని కోరాం.

- కొంపల్లి సైదులు, మాజీ ఎంపీటీసీ,

కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు

అమ్మనబోలు మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని కోరుతూ గ్రామస్థులు ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామస్థుల వినతి మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఉమ్మడి కార్యాచరణతో, తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఈ మేరకు ఈ నెల 30వ తేదీన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక సమర్పించి తదుపరి ఆదేశాల మేరకు రీచ్ గుర్తింపుపై నిర్ణయం తీసుకుంటాం.

- వెంకటేశ్వర్‌రావు, ఏడీ, మైనింగ్‌శాఖ

జీపీకి సమకూరనున్న ఆదాయం

అమ్మనబోలు మూసీ వాగు ఇసుక రీచ్‌గా గుర్తిస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు సంబంధిత గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరనుంది. ఇసుక తరలింపు కోసం కట్టే రాయల్టీ నుంచి ట్రాక్టర్‌కు రూ.100ల చొప్పున గ్రామ పంచాయతీ ట్రెజరరీ ఖాతాలో జమ కానుంది. మైనింగ్ అధికారుల లెక్కల ప్రకారం ఒక హెక్టార్‌లో సుమారు 75వేల నుంచి లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను సేకరించుకోవచ్చు. ఒక ట్రాక్టర్‌లో సుమారు 3టన్నుల మేర ఇసుకను రవాణా చేసేందుకు సుమారు 25వేల ట్రిప్పులవుతుంది. దీంతో ట్రాక్టర్‌కు రూ.100 చొప్పున అమ్మనబోలు గ్రామ పంచాయతీకి సాలీనా రూ.25 లక్షల మేర అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

నేడు జిల్లా కేంద్రానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి రాక

నల్లగొండ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి రానున్నట్లు ప్రెస్‌క్లబ్ ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు జిల్లా కేంద్రంలోని రామగిరి సెంటర్‌లో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో సమకాలీన అంశాలపై మీట్ ద ప్రెస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టు మిత్రులందరూ సకాలంలో హాజరై మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భగవద్గీత పంపిణీ కార్యక్రమం

మునుగోడు రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మునుగోడు మండల హిందూ ఫౌండేషన్ కన్వీనర్ ముచ్చపోతుల స్రవంతి ఆధ్వర్యంలో పలివెల గ్రామంలో భగవద్గీత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దైవ ధర్మం, దేశ రక్షణ కోసం తమవంతు బాధ్యతగా రమేష్ నేత 2021లో హిందూ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. 50భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుర్రం నరసింహ, పలివెల సర్పంచ్ గుజ్జల బాలరాజు, ఎంపీటీసీ కృష్ణయ్య, రాములు, నరసింహ, శ్రీలక్ష్మి, సులోచన, జయప్రద పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

● బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్



నియామక పత్రాలను అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండరూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ మండలంలోని మేళ్లదుప్పలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బూత్ కమిటీల, బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ని రెండుసార్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించిన నీచమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి అంబేడ్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాదైనా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేదని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. అనంతరం మొదటి, రెండో బూత్ కమిటీ అధ్యక్షులుగా ఆలకుంట్ల సునీల్, నందిపాటి రాకేష్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి బండారు ప్రసాద్, రాష్ట్ర నాయకుడు పోతేపాక సాంబయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్, నాయకులు రేగట్టె రూక్నగౌడ్, ముత్యాల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి



ఎమ్మెల్యే వీరేశానికి వినతిపత్రం అందజేస్తున్న మునిసిపల్ కార్మికులు

చిట్యాల, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్మికుల వేతనాలు పెంచేందుకు సహకరించాలని మునిసిపల్ కార్మికులు కోరారు. చిట్యాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు. అర్హులైన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జడల నర్సింహ, లక్ష్మయ్య, బాకీ అండాలు, మేడి శేఖర్, నల్ల శంకర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో వైభవంగా మాస కల్యాణం

నకిరేకల్, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం మాస కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ పార్వతి సహిత శ్రీ రామలింగేశ్వరస్వామి 118వ మాస కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు జిగురు లక్ష్మీనర్సింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్నగౌడ్, చెన్న చంద్రశేఖర్‌నేత, మాజీ చైర్మన్ కొండ జానయ్యగౌడ్, వీరవెల్లి శ్రీధర్, గుండా వెంకటేశ్వర్లు, కోటగిరి శంకర్, పందాల సైదులుగౌడ్, దయాకర్ పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

మునుగోడు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని హైస్కూల్‌లో త్వరలో నిర్వహించే 1960 నుంచి 2023 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల మహా ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థులు పాలకూరి నర్సింహాగౌడ్, మాజీద్ బాబా, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, నారబోయిన రవిముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆ పాఠశాలలో నిర్వహించిన మహా ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సహచర విద్యార్థులందరూ నేను సైతం అంటూ కదిలివచ్చి విజయవంతం చేయాలని పలువురు పూర్వ విద్యార్థులు కోరారు. అక్షరజ్ఞానం పొందటానికి వేదికైన బడిని అభివృద్ధి చేయడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్ది స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశం మరోసారి నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు కర్నాటి స్వామియాదవ్, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి ఉపేందర్‌రెడ్డి, యడవెల్లి సురేష్‌కుమార్, మిర్యాల స్వామినేత, పందుల యాదయ్య, ఎస్ఆర్. వెంకటేశ్వర్లు, గిరి, దత్తు, తిరందాస్ శ్రీనివాస్, శరత్‌బాబు, కుమారస్వామి, పల్లెర్ల శ్రీకాంత్, మధుకర్, శ్రీను, దుబ్బ విజయ్ భాస్కర్, రాజశేఖర్, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నాంపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

కాశీవారిగూడెం వాసికి డాక్టరేట్

తిప్పర్తి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండలవాసికి డాక్టరేట్ దక్కింది. 16 ఏళ్లుగా సామాజిక కార్యక్రమంలో భాగంగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అంధత్వాన్ని నిర్మూలించేందుకు విశేష కృషి చేసిన షేక్ ఖలీమ్‌కి ఆదివారం డాక్టరేట్ ప్రదానం చేశారు. తిప్పర్తి మండల పరిధిలోని కాశీవారిగూడెం గ్రామానికి చెందిన ఆయన మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది అంధులకు కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించారు. అంతేకాక ఎంతోమందికి స్నేహితుల సహకారంతో రక్తదాన కార్యక్రమాలు చేయించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన ఫౌండేషన్ శనివారం హైదరాబాద్‌లోని సిటీ కల్చరల్ ప్రోగ్రాం, అవార్డు సెర్మోనిలో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

రైతు భరోసా 10ఎకరాలకు ఇవ్వాలి

● మంత్రి తుమ్మలకు డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి వినతి



మంత్రి తుమ్మలను కలిసిన డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం బేషరతుగా ప్రతీ రైతుకు 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. రైతులకు పెట్టుబడి రూపేన అందాల్సిన రైతుభరోసాను ఎన్నికల ముందు ఎకరానికి రూ.7500 చెల్లిస్తామని ప్రకటించినందున ఈ సీజన్‌లో సంక్రాంతి పండుగ నుంచి రైతుభరోసా నిధులు జమ చేయాలన్నారు. గత ప్రభుత్వం ఎకరాకు రూ.5వేలు మాత్రమే ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.7500లు, సంవత్సరానికి ఎకరాకు రూ.15వేలు ఇవ్వడం హర్షణీయమన్నారు. అదేవిధంగా రుణమాఫీ నిధులను వెంటనే కేటాయించి మిగిలిన రైతులందరికీ రుణమాఫీని వర్తింప చేయాలని కోరారు. రైతుభరోసాతో పాటు రుణమాఫీ పూర్తి చేయడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేసిందన్నారు. సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డీసీసీబీ రూ.2700 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని, దానిని రూ.3వేల కోట్ల టర్నోవర్ తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తర్వాత రైతుభరోసా నిధులు జమ చేస్తామని, అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తింప చేస్తామన్నారు.

నల్లగొండ క్లబ్ సేవలు ప్రశంసనీయం

● మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ క్లబ్ నిర్వహిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని నల్లగొండ మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. నల్లగొండ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండలోనే కాకుండా రాష్ట్రంలో కూడా ఆదర్శ క్లబ్‌గా గుర్తింపు పొందడం గర్వకారణంగా ఉందన్నారు. నల్లగొండ పట్టణంలో 66 సంవత్సరాల నుంచి అంచెలుఅంచెలుగా అభివృద్ధి చెందుతూ సుందరమైన ప్రదేశంగా క్లబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. 100వ సారి రక్తదానం చేసిన కమిటీ సభ్యుడు కొప్పుల సుధాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఈ రక్తదానంలో 105 మంది పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ పెద్దలు గోలి అమరేందర్‌రెడ్డి, చల్లా వెంకటరమణ, మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, గోనారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మోహన్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఇటీవల మృతి చెందిన దామరచర్ల మండలం జైత్రాతండాకు చెందిన బాలింత ఆడావత్ రాజేశ్వరి కుటుంబానికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తరఫున మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అందజేశారు. రాజేశ్వరిని కాన్పుకోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకువచ్చారు. శిశువుకు జన్మనిచ్చి ఆమె మృతి చెందింది. పార్టీ శ్రేణులు విషయాన్ని తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

శాలిగౌరారం, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం చిత్తలూరులో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చిత్తలూరు గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మాల యువజన నాయకులు పీర్నాయకం కిరణ్‌కుమార్, నరేష్, సీపీఎం మాజీ గ్రామ కార్యదర్శి పీర్నాయకం అనంతరావు, కేవీపీఎస్ మండల కార్యదర్శి దాసరి దేవచిత్తం మాట్లాడుతూ దేశ ప్రజలకు కేంద్ర హోంమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సీపీఐ జెండా ఆవిష్కరణ

మర్రిగూడ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం సీపీఐ జెండాను పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ సభ్యులు ఆకుల వెంకట్రాం పటేల్, గ్రామ కార్యదర్శి ఈద మారయ్య, నాయకులు వడ్డెమాన్ వెంకటయ్య, బడేటి పెద్దయ్య, ఉప్పునూతల సత్తయ్య, జరుపుల రామరాజు, కోన్‌రెడ్డి ముత్తమ్మ పాల్గొన్నారు.

అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లిన కారు

● తృటిలో ప్రాణాలతో బయటపడిన నలుగురు ● వెంటనే స్పందించిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది

మునుగోడు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మునుగోడు శివారులో ఆదివారం రాత్రి బొలెరో వాహనం అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లింది. కారులో ఉన్న నలుగురు అదృష్టవశాత్తు ప్రాణాలతో బయపడ్డారు. కట్టంగూరు మండలం దుగినెల్లి గ్రామానికి చెందిన జడిగల రాజు, తన భార్య పుష్పలత, కుమారులు సిద్దు, లక్కీలతో కలిసి కనగల్ మండలం పొనుగోడు గ్రామంలోని తన అత్తగారింటికి వెళ్లి సొంతూరుకు తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలోని మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ శివారులోని గోపిరెడ్డిని బావి మూలమలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లింది. వాహనం దెబ్బతిన్నప్పటికీ అందులో ఉన్న నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. బావిలో పడిన వాహనం నుంచి బయటికి వచ్చి దానిపై కూర్చొని, వారి వద్ద ఉన్న ఫోన్లతో బంధువులకు సమాచారం ఇచ్చారు. తమను బయటకు తీయాలని కేకలు వేశారు. అప్పటికే ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు ఇచ్చిన సమాచారంతో స్థానిక పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని వారికి ధైర్యం చెప్పారు. వెంటనే ఫైర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వారు హుటాహుటిన చేరుకొని క్షతగాత్రులను బయటకు తీశారు. అదృష్టవశాత్తు వారంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక పీహెచ్‌సీకి తరలించి వైద్య చికిత్స అందించారు. అక్కడికి చేరుకున్న బంధువులు వారిని తీసుకెళ్లారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బందిని స్థానికులు అభినందించారు.



బావిలో పడిన బొలెరో వాహనంపై కూర్చున్న బాధితులు



స్వల్ప గాయాలతో బయటపడిన సిది, లక్కీ





జోరుగా యాసంగి నాట్లు






మునుగోడు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మునుగోడు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో యాసంగి సీజన్‌లో వరి పంట సాగు పనులను రైతులు మొదలపెట్టారు. కొద్ది రోజులుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే వానాకాలం వరి కోతలు, కొనుగోళ్లు పూర్తయ్యాయి. కోతలు తుది దశలో ఉన్న తరుణంలోనే కొందరు రైతులు ముందస్తుగా పంట పొలాలను దున్నుకొని నారుమళ్లు సిద్ధం చేశారు. వర్షాలు పెద్దగా కురియలేదు. ఇటీవల కాలంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు సైతం రైతులు సాగు పనులను చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. పూర్తిగా వర్షాధారంపైనే వ్యవసాయ పంటలు సాగవుతుంటాయి. ప్రధానంగా వరి పంటను బోరు బావుల కింద మాత్రమే సాగు చేస్తుంటారు. ఈ క్రమంలో బోర్లు ఉన్న రైతులు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. సకాలంలో పనులు పూర్తి చేసుకునేందుకు రైతులు పనుల్లో బీజీ అయ్యారు. ఈ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణంలో వరి పంట సాగవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులు పంట సాగులో మెళకువలు పాటించాలని, ప్రధానంగా నారు ముదురక ముందే సకాలంలో నాటు కోవాలని సూచిస్తున్నారు. నీటి లభ్యత ఉన్న మేరకే నాటు కోవాలని పేర్కొంటున్నారు.

మంచు గుప్పిట్లో కట్టంగూరు





కట్టంగూరు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కట్టంగూరును ఆదివారం ఉదయం మంచు కమ్మేసింది. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉదయం 7.30 గంటల వరకు కూడా మంచు తేరిపోకపోవడంతో వాహనదారు లు వాహనాలకు లైట్లు వేసుకొని ఇబ్బం దులు పడుతూనే ప్రయాణించారు. కట్టంగూరులోని కలిమెర రోడ్డు, కురుమర్తి రోడ్డు మంచు కమ్మివేయడంతో పల్లెటూర్లకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.125	200	225
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.130	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 19.0



నల్లగొండలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

పునర్నిర్మాణానికి సీపీఐ తహతహ

కమ్యూనిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా వెలుగొందిన నల్లగొండ జిల్లా నుంచే పునర్నిర్మాణం ప్రారంభిస్తామని పేర్కొంటున్న సీపీఐ అందుకు శతవార్షికోత్సవాన్ని వేదికగా చేసుకోవాలని భావిస్తోంది. సమాజంలో అన్నివర్గాలను చైతన్యపరచడంతో పాటు, అన్ని రకాల ప్రజాసమస్యలపై పోరాటాలు రూపొందించి ప్రజలకు దగ్గరవ్వాలని నిర్ణయించింది. కమ్యూనిస్టులు విడిపోయిన తర్వాతే బలహీనపడుతూ వచ్చి ప్రస్తుతం ఉనికి కోసం పోరాడుతున్న పరిస్థితిని అంగీకరిస్తూనే మళ్లీ కమ్యూనిస్టులంతా ఏకతాటిపైకి వచ్చి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని, అందుకు శతవసంతాల సందర్భంగా కార్యాచరణ అమలుచేయాలనే సంకల్పంతో ఉంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి, నల్లగొండ)

- గతంలో కంచుకోటగా నిలిచిన ఉమ్మడి జిల్లా
- ఆంధ్ర మహాసభ మొదలు పార్లమెంటరీ రాజకీయాల వరకు చెరగని ముద్ర
- పార్లమెంట్‌ను ప్రారంభించిన రావి నారాయణరెడ్డి
- శతవార్షికోత్సవం సందర్భంగా కమ్యూనిస్టు పార్టీల విలీనానికి ప్రతిపాదన

నిజాం సంస్థానంలో ఉన్నప్పటి నుంచే ఆంధ్రమహాసభ పేరుతో వెట్టిచాకిరీ, అంటరానితనం, అందరికీ సమానహక్కులు, సమాన విద్య కోసం కమ్యూనిస్టులు పోరాడారు. నల్లగొండ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు నేత రావినారాయణరెడ్డి 1941లో నల్లగొండ జిల్లాలోని చిలుకూరులో నిర్వహించిన 8వ నిజాం ఆంధ్రమహాసభకు, అదేవిధంగా 194లో భువనగిరిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించారు. ఈమహాసభ నుంచే ఆంధ్రమహాసభ రెండుగా విడిపోయింది. అతివాదుల నేతృత్వంలోని ఆంధ్రమహాసభకు రావి నారాయణ రెడ్డి నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలోనే ఖమ్మంలో 1945లో సమావేశం జరిగింది. కమ్యూనిస్టుల నేతృత్వంలోని నైజాం ఆంధ్ర మహాసభను విస్తృత రాజకీయ....

- మిగతా 6వ పేజీలో...

ఉద్యమాల గడ్డపై శతవసంత ఉత్సవాలు

నేడు 20వేల మందితో నల్లగొండలో సభ

నేడు సీపీఐ బహిరంగ సభ

- ఎన్జీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- హాజరుకానున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): సీపీఐ శతవసంతాల సందర్భంగా నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం జరిగే బహిరంగసభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి రానున్నారు. సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని కూడా ప్రసంగిస్తారు. ఈ సభను విజయవంతం చేసేందుకు ఇప్పటికే జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. పార్టీకి ఉమ్మడి జిల్లాలో ఉన్న 15వేల మంది ఎర్రచొక్కాలు, ఎర్రచీరలు ధరించి రావాలని నిర్ణయించారు. క్లాక్‌టవర్ నుంచి సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహిస్తారు. బహిరంగ సభ సందర్భంగా కళాప్రదర్శనలు నిర్వహించనున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నలువైపులా ఎర్రతోరణాలు, బ్యానర్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. బహిరంగసభ వేదిక ఏర్పాట్లను సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మల్లేపల్లి ఆదిరెడ్డి, తదితరులు ఆదివారం సాయంత్రం పరిశీలించారు.



సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 24,905

- నేడు తుది జాబితా
- హన్మకొండ, నల్లగొండ, ఖమ్మంలోనే అత్యధిక ఓటర్లు
- సిద్దిపేట, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో స్వల్పం



నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): శాసనమండలి నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల సంఖ్య తేలింది. తుది సవరణల అనంతరం ఆదివారం సాయంత్రానికి మొత్తం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 24,905గా నమోదైంది. ఈమేరకు సోమవారం తుది జాబితాను నియోజకవర్గ ఎన్నికల అధికారి, నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి ప్రకటించనున్నారు. ఓటర్లలో అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,098 మంది ఉండగా, ఆ తర్వాత నల్లగొండలో 4,483 మంది, ఖమ్మం జిల్లాలో 3,955 మంది ఓటర్లు నమోదయ్యారు. అత్యల్పంగా సిద్దిపేట జిల్లాలో 163 మంది ఓటర్లు ఉండగా, ఆతర్వాత భూపాలపల్లిలో 323 మంది, ములుగు జిల్లాలో 612 మంది మాత్రమే ఓటర్లు నమోదయ్యారు. మొత్తం 12 జిల్లాల్లో, 191 మండలాల్లో విస్తరించిన ఈ నియోజకవర్గంలో 200 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం ఓటర్లలో...

- మిగతా 6వ పేజీలో...

జిల్లా	మండలాలు	పోలింగ్‌స్టేషన్లు	పురుషులు	మహిళలు	మొత్తం
సిద్దిపేట	4	4	120	43	163
జనగాం	12	12	556	365	921
హనుమకొండ	11	15	2884	2214	5098
వరంగల్	13	13	1381	844	2225
మహబూబాబాద్	18	16	1083	535	1618
జె.భూపాలపల్లి	7	7	211	112	323
ములుగు	9	9	394	218	612
భద్రాద్రికొత్తగూడెం	23	23	1038	911	1949
ఖమ్మం	21	24	2300	1655	3955
యాదాద్రి	17	17	595	326	921
సూర్యాపేట	23	23	1690	947	2637
నల్లగొండ	33	37	2688	1795	4483
మొత్తం	191	200	14,940	9,965	24,905

ఇళ్ల మరమ్మతులు పూర్తిచేయాలి

కలెక్టర్ ఇలాత్రిపాఠి



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కాలనీ సముదాయంలో మరమ్మతులన్నింటినీ జనవరి 15లోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. ఆదివారం అర్బన్ కాలనీలోని ఇళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇప్పటికే నిర్మించిన ఇళ్లకు చిన్న చిన్న మరమ్మతులకు అంచనాలు రూపొందించి పూర్తిచేయాలని, మౌలిక వసతులైన తాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. కాలనీలో 550 గృహాలు జీప్లస్-2 మోడల్‌లో నిర్మించగా, బ్లాక్‌ల వారీగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఆమె వెంట మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్,పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.

దర్వేశీపురం ఆలయాన్ని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

(ఆంధ్రజ్యోతి, కనగల్): మండలంలోని దర్వేశీపురం రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని కలెక్టర్ కుటుంబ సమేతంగా ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. గర్భగుడిలో అమ్మవారికి నిర్వహించిన పూజలు, కుంకుమ అభిషేకంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వారిని మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది శాలువాలతో సన్మానించి అమ్మవారి పట్టువస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సునిత, కార్యదర్శి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం, సీపీఐ నాయకులు

నల్లగొండ రూరల్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ డీఈవో కార్యాలయం ఎదుట అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి, నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి అంబేడ్కర్‌ను కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాడ్‌చేశారు. అమిత్‌షాను ప్రధానమంత్రి వెనకేసుకుని రావడం, ఆయన వ్యాఖ్యలపై నోరు విప్పకపోవడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించి కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కలిసి రాజ్యాంగం రద్దు కోసం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఇందుర్ సాగర్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, సిహెచ్.లక్ష్మీనారాయణ, పి.ప్రభావతి, ఎండి. సలీం, దండంపల్లి సత్తయ్య, నల్పరాజు సైదులు, మల్ల మహేష్, కొండా అనురాధ, గాదె నరసింహ, దండం పెల్లి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో.. పలు మార్పులు

విద్యారంగానికి 2024 కాస్త కలిసివచ్చింది. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ మినహా, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విద్యారంగం కాస్త గాడిలో పడింది. 2024-25 విద్యా సంవత్సరంలో జూన్‌లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, ఆగస్టు నాటికి 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందాయి. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు సెప్టెంబరు నాటికే ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు లభించింది. విద్యార్థుల మెస్, కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం 40శాతం పెంచింది.

- (ఆంధ్రజ్యోతి,కోదాడ)



- ఉపాధ్యాయ నియామకాలతో పాఠశాలల బలోపేతం
- సకాలంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు
- నూతన విద్యావిధానానికి సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.260కోట్లు
- టోకెన్లు ఇచ్చి 12నెలలైనా అందని వైనం

మననం 2024

ఉపాధ్యాయుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తిచేయడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తగ్గింది. అంతేగాక ప్రతీ మండలానికి ఇన్‌చార్జీ ఎంఈవోలను నియమించడంతోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు చెల్లించింది. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉండటం, కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ ఎడ్యుకేషన్ పాలసీకి సహకరించాలని ఇటీవల జరిగిన జాతీయ విద్యా సదస్సులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయడంతో పాఠశాల విద్యకు నిధులు అధికంగా వచ్చే అవకాశం ఏర్పడింది. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. గత విద్యా సంవత్సరంతో పోల్చితే నవంబరులోనే డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో రెండో సెమిస్టర్‌కు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే సీనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు పూర్తికాగా, మార్చిలో జరిగే వార్షిక, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. పదో తరగతి పరీక్షలకు మరో 100రోజుల సమయం ఉండటంతో ఉత్తమ ఫలితాలు సాధనకు లక్ష్య...

- మిగతా 6వ పేజీలో...

ఎంఈవోల నియామకం

గత విద్యా సంవత్సరం వరకు మూడు నుంచి నాలుగు మండలాలకు ఒక ఎంఈవో ఉండేవారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం బలోపేతానికి, జవాబుదారీతనం పెంచేందుకు ప్రతీ మండలానికి ఒక ఎంఈవోను నియమించింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ పెరగటంతోపాటు, పాలనాపరంగా మార్పు వచ్చినట్లయింది.

దోస్త్‌తో డిగ్రీలో పూర్తిస్థాయిలో నిండని సీట్లు



ఎంజీ యూనివర్సిటీ పరిధిలో 62 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 12 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కాగా, 50 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 30వేల సీట్లు ఉన్నాయి. కాగా, 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు సుమారు 6వేల మంది మాత్రమే. 12 కళాశాలలు జీరో అడ్మిషన్లకు పరిమితమయ్యాయి. 30 కళాశాలల్లో కేవలం 30మంది మాత్రమే చేరారు. ఇదిలా ఉంటే గత విద్యా సంవత్సరంలో సెమిస్టర్ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే మొదటి సెమిస్టర్ పరీక్షలు పూర్తికాగా, విద్యార్థులు రెండో సెమిస్టర్‌కు సిద్ధం అవుతున్నారు. మరో వైపు మొదటి సంవత్సరం ఇంటర్, డిగ్రీలో చేరిన విద్యార్థులు సకాలంలో ఉప కారవేతనాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వడం, ఈ ప్రక్రియ పూర్తి కావడంతో పెండింగ్‌కు అవకాశం లేకుండా పోయింది.

బడా పారిశ్రామికవేత్తల కొమ్ముకాస్తున్న కేంద్రం



యూటీఎఫ్ మహాసభల్లో మాట్లాడుతున్న కె.వీరయ్య

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వీరయ్య

నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బడా పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తోందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వీరయ్య ఆరోపించారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభ లు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు వనరులు లేవని తప్పుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ విద్య కేవలం ఉపాధ్యాయులది మాత్రమేనని, తమ బాధ్యత కాదని, ఉపాధ్యాయులను దోషులుగా నిలబెడుతున్నాయన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించకుండా తప్పించుకుంటున్నాయని, నేటి సమాజం లో కేవలం పేదల బిడ్డలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనాథలుగా భావిస్తున్నాయన్నా రు. ఏడాది కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు, బలహీనవర్గాలకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. మోదీ ప్రధాని అయిన తర్వాత అదాని ఆస్తులు అమాంతం పెరిగాయన్నారు. సభలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, కె.సోమశేఖర్, ఎ.వెంకట్, డి.సత్యానంద్, జి.నాగమణి, వై.జ్ఞానమందరి, రాజు, రవి, ప్రసాద్, రవికుమార్, శాంతకుమారి, టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం, జిల్లా ఉపాధ్యాక్షురాలు బడుగు అరుణ, నర్ర శేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, నలపరాజు వెంకన్న పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు నిధులు పెంచాలి: నర్సిరెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యకు నిధులు పెంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. మహాసభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 15శాతం, కేంద్ర బడ్జెట్‌లో 5నుంచి 6శాతం నిధులు కేటాయించాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూలో క్వాలిటీ పెంచాలన్నారు.

యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ పాఠశాలలపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరగాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టంను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం పాల్గొన్నారు.

20వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



కలెక్టరేట్ ఎదుట బతుకమ్మ ఆడి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు


నల్లగొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. ఎస్ఎస్ఏ మహిళా ఉద్యోగులు బతుకమ్మలు పేర్చి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆటాపాటలతో నిరసన తెలిపారు. 20 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమాని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ములుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, లంకలపల్లి నగేష్, ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, అబ్దుల్లా, యూసుఫుద్దీన్, చౌడోజు శ్రీధర్, సావిత్రి, పుష్పలత, ఎర్రమల్ల నాగయ్య, లలిత, సుజాత, వసంత పాల్గొన్నారు.

దేవరకొండ ఖిల్లాకు పూర్వవైభవం వచ్చేనా?

» పర్యాటక రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
» చిగురిస్తున్న ఆశలు



శివరాత్రికి దేవరకొండకు ఖిల్లాకు చేరుకుంటున్న పర్యాటకులు, భక్తులు (ఫైల్), దేవరకొండ ఖిల్లా



దేవరకొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఖిల్లాకు సుదీర్ఘ చరిత్ర ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో దేవరకొండ ఖిల్లాకు పూర్వ వైభవం వస్తుందన్న ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఇటీవల అసెంబ్లీలో దేవరకొండ ఖిల్లా చరిత్రను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించి పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో దేవరకొండ ఖిల్లాకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండ ఖిల్లాకు 750 సంవత్సరాలకుపైగా సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికార చిహ్నామైన పూర్ణకుంభాన్ని అందించిన చరిత్ర దేవరకొండ ఖిల్లాకు ఉంది. గిరిదుర్గంగా పేరొందిన దేవరకొండ కోట 524 ఎకరాలలో 550 అడుగుల ఎత్తులో నిర్మితమై ఉంది. ఖిల్లాలో ప్రతీ సంవత్సరం శివరాత్రి, ఏకాదశి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతా యి. దేవరకొండ ఖిల్లాలోని కోనేరుకు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఎంత కరు వు వచ్చినా ఖిల్లాలోని కోనేరు ఎండిపోయిన దాఖాలాలు లేవు. పచ్చి కొబ్బరినీరు తలపించే విధంగా కోనే రు నీరు ఉండటంతో స్థానికులు, పర్యాటకులు, గొర్రెలు, మేకల కాపర్లు కోనేరు నీటిని ఇప్పటికి తాగుతుంటారు. గత ప్రభుత్వాలు దేవరకొం డ ఖిల్లాను పట్టించుకోకపోవడంతో చారిత్రక కట్టడాలు, శిల్పా లు, ప్రధాన గోపురాలు, ముఖ ద్వారం, శిథిలావస్థ కు చేరుకుంది. దేవరకొండ ఖిల్లాలో పార్కు నిర్మా ణం కోసం గత ప్రభుత్వం రూ. 5కోట్ల రూపాయ లు మంజూరు చేసింది. ప్రస్తుతం రూ.5 కోట్లతో 5 ఎకరాల్లో ఖిల్లాలో పార్కు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రారంభం చేయాల్సి ఉంది. పార్కుతోపాటు ఖిల్లా అభివృద్ధికి ప్రభుత్వం నిధు లు కేటాయించి అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. దేవరకొండ ఖిల్లా హైదరాబాద్‌కు 100 కిలోమీటర్లు, నాగార్జునసాగర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేవరకొండ ఖిల్లాకు సుదీర్ఘ చరిత్ర ఉండటంతో విదేశీ పర్యాటకులు సైతం దేవరకొండ ఖిల్లాను సందర్శించేందుకు ఆకస్తిచూపుతున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించి నూతన సంవత్సరంలోనైనా పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని స్థానికులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఖిల్లాకు రూ.200 కోట్లు కెటాయించాలి



దేవరకొండ ఖిల్లాను ప్రభుత్వం పర్యాటక రంగంగా ఏర్పాటు చేయాలి. రూ.200 కోట్లు కేటాయించి ఖిల్లాను అభివృద్ధి చేయాలి. చారిత్రక కట్టడాలు, శిల్పాలు నిర్వాహణ లేకపోవడంతో శిథిలమవుతున్నాయి. పర్యాటకులు ఆసక్తి చూపుతున్నందున నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.

- గాజుల రాజేష్, దేవరకొండ

ఖిల్లా పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు కృషి



దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. త్వరలో ఖిల్లాకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. దేవరకొండ ఖిల్లాలో రూ. 5 కోట్లతో 5 ఎకరాల్లో నిర్మించిన పార్కు పనులు పూర్తయ్యాయి. త్వరలో పార్కును ప్రారంభిస్తాం. ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యమిస్తుంది.

- నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే

కొనుగోళ్లల్లో జాప్యం లేకుండా చూడాలి

కొండమల్లేపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లల్లో జాప్యం లేకుండా చూడాలని పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. మండలపరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించారు. కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు క లుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేడు గుర్రపుతండాలో వైద్యశిబిరం

నేరేడుగొమ్ము, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రపుతండాలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో చారోన్ హరోన్ జైనాయక్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆర్థిక సహకారంతో సోమవారం వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ తెలిపారు. గుర్రపుతండాలోని హలేతియా బంజార స్కూల్ ఆవరణలో ప్రముఖ వైద్యులతో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

అడవిదేవులపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 31, నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వి.శేఖర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకల్లో మండల పరిధిలో డీజే అనుమతి లేదని, ఎవరైనా డీజేలను పెడితే కేసులను నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మద్యం తాగడం రోడ్లపై న్యూసెన్స్ క్రియేట్ చేస్తే అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుంటే కేసులను నమోదు చేస్తామన్నారు. ఆటో టాప్‌పైన వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఆటోడ్రైవర్లు ప్రయాణికుల పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విద్యారంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

● ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

దేవరకొండ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని ఏ బీవీపీ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యుడు అంకూరి శ్రీకాంత్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఆదివారం ని ర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఇప్పటివరకు వి ద్యాశాఖమంత్రిని నియమించకపోవడం విచారకరమన్నారు. విద్యార్థులు పలు సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. సమావేశంలో ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టళ్ల కన్వీనర్ ఎలమల గోపిచంద్, నాయకులు హేమ సుందర్, సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

హాలియా, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని డాక్టర్ నులక రవీందర్‌రెడ్డి అన్నారు. హాలి యా మునిసిపాలిటీలోని ఆదిత్య కేర్ ఆస్పత్రిలో డాక్టర్ నులక రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి షుగర్, బీపీ, కొలెస్ట్రాల్, ఈసీజీ, డయాబెటిస్, థైరాయిడ్, నరాల బలహీనత వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. 150 మందికి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య పరీక్షలను చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు పలు రకాల పరీక్షలను ఉచితంగా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిక్కల ధనుంజయ్‌రెడ్డి, చెన్ను వీరారెడ్డి, రాజిరెడ్డి, మధు, నాగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమాదబీమా అందజేయాలి



భవన నిర్మాణ కార్మికులకు సభ్యత్వం అందజేస్తున్న బషీర్

నాగార్జునసాగర్, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమాను రూ.10లక్షలకు పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బషీర్ అన్నారు. సాగర్ ఫైలాన్‌కాలనీలోని దొడ్డి కొమురయ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. నందికొండ మునిసిపాలిటీలో మీ సేవా కేంద్రం ద్వారా లేబర్ ఇన్సూరెన్స్ చేసుకునే సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 10వేల పింఛన్ వెల్ఫేర్ ద్వారా అందజేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు గుజ్జుల కొండల్, కార్యదర్శి అంజనేయులు, వెంకటేశ్వర్లు, గోవిందు, హనుమంతు, వెంకటేశ్వర్లు, ఆనంద్ పాల్, రోషయ్య రవి పాల్గొన్నారు.

శబరిమలకు బయలు దేరిన స్వాములు

చింతపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడుకొండ్ల, వెంకటేశ్వరనగర్‌కు చెందిన అయ్యప్ప మాలధారులు ఆదివారం మండల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి గురుస్వామితో కట్టుకొని శబరికి బయలుదేరారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

జమిలి పేరుతో రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర

● సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

హాలియా, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): జమిలి ఎన్నికల పేరుతో మోదీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హాలియాలో ఆదివారం నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్‌లో అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవహేళన చేశారని, తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని అన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను పేరుతో ఏకచత్రాధిపత్యం కొనసాగించాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశారని, 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్స్‌గా కుదించి కార్మిక హక్కులు కాలరాసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలుచేయాలని, రైతు భరోసా వెంటనే రైతులకు అందించాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఇంటింటి సర్వేలో అధికారులతో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అటవీ భూములకు హక్కు పత్రాలు కలిగిన రైతులకు భూమాతలో వెంటనే పట్టాదారు పాస్‌పుస్తకం అందించాలని డిమాండ్ చేశారు. హాలియాలో 48 సర్వే నెంబర్‌లో ఉన్న పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు అందించి డ్రైనేజీ, కరెంట్, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రెబెల్లి వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాగ్యానాయక్ సేవలు మరువలేనివి

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



రాగ్యానాయక్ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, భారతీ రాగ్యానాయక్

మిర్యాలగూడ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): ధీరావత్ రాగ్యానాయక్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శంకర్‌నాయక్, రాగ్యానాయక్ కుమారుడు స్కైలాబ్‌నాయక్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటునందించడమే కాకుండా వారి పక్షాన అసెంబ్లీలో వాడివేడిగా తన గొంతును వినిపించడమే కాకుండా గిరిజనుల సమస్యలపై ఎనలేని పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో రాగ్యానాయక్ సతీమణి భారతి, కాంగ్రెస్ నాయకులు షైబూబ్ అలీ, పగిడి రామలింగయ్య యాదవ్, పొదిల శ్రీనివాస్, తక్కెళ్లపల్లి సైదులు, సిద్ధూనాయక్, బెజ్జం సాయి, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హాలియా, తిరుమలగిరి(సాగర్): మాజీ ఎమ్మెల్యే దివంగత ధీరావత్ రాగ్యానాయక్ పేదల కోసం అహర్నిశలు కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆదివారం జిల్లాలోని హాలియా, తిరుమలగిరి (సాగర్) మండలాల్లో మాజీ దివంగత నేత రాగ్యానాయక్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హాలియా మునిసిపాలిటీ ప్రధాన సెంటర్‌లో ఆయన చిత్రపటానికి ఎస్టీసెల్ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సభావత్ పాండునాయక్ అధ్యక్షతన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంగోతు భగవాన్‌నాయక్, నాయకులు ధనావత్ భాస్కర్‌నాయక్, గౌని రాజారమేష్‌యాదవ్, సుధాకర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మిట్టపల్లి శ్రీనివాస్, పొదిల కృష్ణ, సక్రునాయక్, ప్రసాద్‌నాయక్, చందునాయక్, మోతీలాల్, కృష్ణానాయక్, నరేష్, చైతన్య పాల్గొన్నారు. తిరుమలగిరి(సాగర్)లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జటావత్ లాలునాయక్, నాయకులు పగడాల నాగరాజు, మెరావత్ మునినాయక్, బాలునాయక్, సాయి, రాజుసూరి, హరినాయక్, హచ్చునాయక్, పాండురంగా, కొండల్, నరేష్, లాలు, శ్రీను పాల్గొన్నారు.

యాదవులు రాజకీయాల్లో రాణించాలి



యాదవసంఘం మహాసభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలుయాదవ్

దేవరకొండ, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): యాదవులు ఆర్థికంగా, రాజకీయరంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలో ఆదివారం నిర్వహించిన చందంపేట, నేరేడుగొమ్ము మండలాల యాదవసంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాదవులకు గొర్రెల యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదవులందరినీ ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారానికి అఖిల భారత యాదవసంఘం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం యాదవులకు రుణాలు, సహాయ, సహకారాలు అందించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అధిక ప్రాధాన్యం కల్పించాలని కోరారు. అనంతరం యాదవసంఘం నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడిగా గడ్డం వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం రమేష్, ప్రధానకార్యదర్శిగా మెరుగు వెంకటయ్య, చందంపేట మండల అధ్యక్షుడిగా నారాయణయాదవ్‌తో పాటు కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. సమావేశంలో యాదవసంఘం రాష్ట్రకార్యదర్శి లొడంగి గోవర్ధన్‌యాదవ్, కడారి అంజయ్యయాదవ్, రాజుయాదవ్, సుధాకర్‌యాదవ్, ముత్యాల సర్వయ్యయాదవ్, ఏడుపుల గోవిందుయాదవ్, నక్క వెంకటేష్‌యాదవ్, కొంద్ర శ్రీశైలంయాదవ్, అశోక్ యాదవ్, నేరేడుగొమ్ము, చందంపేట, దేవరకొండ మండలాలకు చెందిన యాదవసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆనాటి జ్ఞాపకాలు మధురం

● ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చింతపల్లి, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో నాంపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 2003-2004 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న నాటి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకునానరు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, రవీందర్, జగల్‌రెడ్డి, ఎండి.సలీం, మల్లప్ప, హెమజ, లక్ష్మి, మల్లారెడ్డి, నాటి విద్యార్థులు రమేష్, వెంకన్న, ఆంజనేయులు, గణేష్, గీత, విజయ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్ పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న నాటి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మృతి చెందిన ఆనాటి ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. సాయంత్రం వరకు ఆటపాటలతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయులు రఘూమారెడ్డి, శేఖర్‌రెడ్డి, బుచ్చయ్య, శ్రీధర్‌రావు, మూనానాయక్, వెంకటమ్మ, లక్ష్మీనారాయణ, మహ్మద్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజేందర్, పుష్పగిరి, అంజిరెడ్డి, సురేందర్, నర్సింహ, రాధిక, సరిత, యమున, భూపాల్‌రెడ్డి, రవి, నరేందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, నాగార్జున, సైదులు, హన్మంత్, దశరథ పాల్గొన్నారు.



వీటీనగర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు



పీఏపల్లిలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న అహ్మద్ చాహూస్

మిర్యాలగూడ, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, ఆర్థికంగా స్వయం ఉపాధి సాధించాలని నేతాజీ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ అహ్మద్ చాహూస్ అన్నారు. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా కుట్టు, అల్లికలు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలు ఇంటి పని చేసుకుంటూనే ఆర్థికంగా ఉపాధి పొందడమే కాకుండా స్వయం కృషితో కుటుంబాన్ని పోషించుకునేందుకు కుట్టు శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. రెండు సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి మహిళలకు ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతాజీ కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు మహమూద్, బాసిత్, శ్రీనివాస్, గోరే, చౌదరి, కౌన్సిలర్ జానీ, వార్డు సభ్యులు మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా నర్సింహస్వామి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

హాలియా, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): హాలియాలోని స్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత పూజల్లో భాగంగా ఆదివారం అష్టాక్షరి సహిత సుదర్శన నర్సింహ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. లోకకల్యాణార్థం జనవరి 11వ తేదీ వరకు ప్రతీ రోజు మూల మంత్ర హోమం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి గోవర్ధన రాఘవాచార్యులు తెలిపారు. ఆదివారం భగవతారాధాణ, నిత్య పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను భక్తులతో నిర్వహించారు. కార్యక్రమంలో పీత వెంకటేశ్వరరాజు, పోలా శ్రీధర్, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, శోభారాణి, రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి జాతరకు నిధులు కేటాయించాలి

మాడ్గులపల్లి, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): దురాజ్‌పల్లి జాతరకు ప్రభుత్వం వెంటనే రూ.100 కోట్లు కేటాయించి పనులు నిర్వహించాలని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సమయం దగ్గర పడుతున్నందున ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని అన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రోడ్లు, మరుగుదొడ్లు, వైద్యం, పార్కింగ్, సీసీ కెమెరాలు వంటి వాటికి వెంటనే నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఊరిబండి సైదులుయాదవ్, తగుళ్ల వెంకన్న, కొమ్ము నాగయ్య, ఊరిబండి నాగరాజు, తగుల శివయాదవ్, అశోక్, కనుకుంట్ల వెంకన్న, లింగయ్య, కొండయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు దూపదీప నైవేద్యం అందజేత



సంత్ సాధు ఆలయానికి దూపదీప నైవేద్యం అందజేస్తున్న నవీన్‌కుమార్

నాగార్జునసాగర్, పెద్దవూర, డిసెంబరు 29(ఆంధ్రజ్యోతి): పెద్దవూర మండల పరిధిలోని సీమానాయక్ తండాలో సంత్ సాధు ఆలయం, సాగర్‌లో కోదండ రామాలయాలకు ధర్మరక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, సామాజికవేత్త మిట్టపల్లి శ్రీనివాస్, డేగవత్ జగన్ ఆదివారం దూపదీప నైవేద్యాలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దేవాలయాలు బాగుంటే మన హిందూ దేశం బాగుంటుందన్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను ఎంచుకొని వాటి పునర్‌వైభవానికి కృషి చేయడం ఫౌండేషన్ లక్ష్యమన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఆలయాలను పునరుద్ధరించి పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, సీతారాంనాయక్, తేజ నాయక్, తరుణ్‌తేజ్, రాందాసు, పెద్దవూరలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్తి శంకర్‌నాయక్, చిట్టిమల్ల నరేష్, రమావత్ తరుణ్‌తేజ్, రమావత్ సీతారాంనాయక్, రమావత్ మోతీరాంనాయక్, రమావత్ లక్ష్మానాయక్, రమావత్ స్వామినాయక్, శ్రీనునాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయ స్వామి ఆలయ వేడుకలు

హాలియా, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అనుముల మండలం పంగవానికుంట తండాలో శ్రీ దత్తాత్రేయస్వామి మొదటి వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రాత్రి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో చిలకమర్రి మురళీధరాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన సంప్రదాయ నృత్యాలు, మహిళా కోలాటాలు, ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. అదేవిధంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పాండురంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, ఆదాసు విక్రమ్, మెగావత్ నెహ్రూనాయక్, మెగావత్ కృష్ణారావు, భజ్యానాయక్, మోతీలాల్‌నాయక్, సుక్యానాయక్, రవినాయక్, బాబునాయక్, రాందాస్, రత్నానాయక్, బిచ్యానాయక్, అంజినాయక్, రంగానాయక్, ముని పాల్గొన్నారు.